News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 01 | సంచిక :306 | ఖమ్మం | శనివారం,డిసెంబర్ 16, 2023 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## యశోదా ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన మాజీ సీఎం కేసీఆర్

- ఆసుపత్రి నుంచి నందినగర్ లోని తన నివాసానికి చేరుకున్న కేసీఆర్
- బాత్రూంలో కాలు జారి పడిన మాజీ సీఎం కేసీఆర్
- యశోదా ఆసుపత్రిలో శస్త్రచికిత్స
- కోలుకున్న అనంతరం నేడు డిశ్చార్జి
- ఆసుపత్రి నుంచి నేరుగా నివాసానికి పయనం



సీకే న్యూస్ హైదరాబాద్ :శస్త్రచికిత్స నుంచి కోలుకున్న మాజీ సీఎం కేసీఆర్ యశోదా ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. కొద్దిసేపటి కిందట నంది నగర్ లోని తన నివాసానికి చేరుకున్నారు. ఆయనకు సంప్రదాయ పద్ధతిలో గుమ్మడి కాయతో దిష్టి తీసి హారతి పట్టి ఇంట్లోకి స్వాగతించారు. కేసీఆర్ రాక నేపథ్యంలో, నంది నగర్ నివాసం వద్ద భారీ కోలాహలం నెలకొంది. కేసీఆర్ ఇంట్లోకి ప్రవేశించగానే, వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు. ఆయనకు పట్టుబట్టలు బహూకరించారు.

వివరాలు 2లో..


## రాష్ట్రంలో 5 పామాయిల్ పరిశ్రమల స్థాపనపై
# మంత్రి తుమ్మల తొలి సంతకం

### 110 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ లు నిర్వహించేలా రెండో సంతకం
### సహకార వ్యవస్థను పూర్తిగా కంప్యూటరీకరణ చేసేందుకు మూడో సంతకం
### సచివాలయంలో మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తుమ్మల నాగేశ్వరరావుగారు



సీకే న్యూస్ హైదరాబాద్ : రాష్ట్రంలో పామాయిల్ సాగుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని..ఆయిల్ పామ్ సాగు రైతు జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతాంగం ఆయిల్ పామ్ సాగువైపు మొగ్గుచూపేందుకు అధికార యంత్రాంగం దిశానిర్దేశం చేయాల్సిన అవసరం ఉందన్నారు. శుక్రవారం సచివాలయంలో వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత,జౌళి శాఖల మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు గారు బాధ్యతలు స్వీకరించారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన రోజే తుమ్మల నాగేశ్వరారవు మూడు కీలక దస్త్రాలపై సంతకాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో మొత్తం 5 ఆయిల్ పామ్ పరిశ్రమలు నెలకొల్పే దస్త్రంపై మంత్రి తొలి సంతకం చేశారు. రూ.1050 కోట్లతో 5 పామాయిల్ పరిశ్రమలు స్థాపించే ఫైలుపై మంత్రి తొలి సంతకం చేశారు. రాష్ట్రంలోని 110 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించేలా రూ.4.07కోట్లతో సాంకేతిక పరిజ్ఞానంతో రైతు వేదికల్ని తీర్చిదిద్దేందుకు రెండో సంతకం చేశారు. ఈ రైతు వేదికల్లో రైతులకు పంటల సాగులో అత్యాధునిక సాగుపద్ధతులపై అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. వ్యవసాయశాస్త్రవేత్తలతో రైతులకు తరచూ అవగాహన సదస్సులు నిర్వహించేందుకు వీలుగా రైతు వేదికల్ని తీర్చిదిద్దుతామన్నారు.సహకార వ్యవస్థలో పారదర్శకమైన పాలన అందించేందుకు గానూ వివిధ విభాగాలను పూర్తిగా కంప్యూటరీకరణ చేసేందుకు అవసరమైన చర్యల కోసం మంత్రి మూడో దస్త్రంపై సంతకం చేశారు. రాష్ట్రంలోని సహకార కమిషనర్, రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీలతోపాటు జిల్లా సహకార కార్యాలయాల్లో అన్ని రకాల కార్యకలాపాలను కంప్యూటరీకరించాలని అధికారులకు మంత్రి సూచించారు. ఈ సందర్భంగా గద్వాల కు చెందిన పట్టు పరిశ్రమ శాఖ అధికారి జగన్నాథ్ కుమారుడు ఆశిష్ కుమార్ కు కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధికారులతో తుమ్మల మాట్లాడుతూ.. రాష్ట్రం లో వచ్చే ఐదేళ్ల లో ఏడాదికి ఒకటి చొప్పున పామాయిల్ పరిశ్రమలను ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వం నెల కొల్పుతామన్నారు. పామాయిల్ సాగు విస్తరణకు

వివరాలు 2లో..



## తెలంగాణలో బీఆర్ఎస్ కనుమరుగు

### లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ – బీజేపీ మధ్యే పోటీ
### 3 రాష్ట్రాల ప్రజలు కాంగ్రెస్ ఉచితాలు తిరస్కరించారు
### బీజేపీ ఎంపీ డాక్టర్ కే లక్ష్మణ్

సీకే న్యూస్ హైదరాబాద్ : తెలంగాణలో బీఆర్ఎస్ కనుమరుగు కాబోతోందని, ఆ పార్టీ మనుగడ ఇక కష్టమేనని బీజేపీ ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపీ డాక్టర్ కే లక్ష్మణ్ అన్నారు. ఆ పార్టీని ప్రజలే తిరస్కరించారని చెప్పారు. రాబోయే లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ మధ్యే పోటీ ఉంటుందని అన్నారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్గఢ్ ప్రజలు కాంగ్రెస్ ప్రకటించిన ఉచితలను తిరస్కరించారని చెప్పారు. ఇవాళ ఆయన బీజేపీ స్టేట్ ఆఫీసులో మీడియాతో మాట్లాడారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ప్రభుత్వ అనుకూలత కారణంగానే విజయం సాధ్యమైందని చెప్పారు. పార్లమెంటు సెమీఫైనల్ లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు చెంప

వివరాలు 2లో..

# అప్పుల కుప్పగా తెలంగాణ



- అన్ని శాఖల పరిస్థితి అంతే
- దివాలా తీసిన రాష్ట్రాన్ని గాడిన పెడ్తం
- తెలంగాణ స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటోంది
- ప్రజలకు, పాలకులకు మధ్య ఇనుప కంచెల్లేవ్
- దుబారా ఖర్చులు చేయం, ఆడంబరాలకు పోం
- ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తం
- శాసన సభలో గవర్నర్ తమిళిసై ప్రసంగం

సీకే న్యూస్ హైదరాబాద్ :రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గాడి తప్పిందని, అప్పుల ఊబిలో ఉందని గవర్నర్ తమిళిసై అన్నారు. ఇవాళ ఉభయ సభలను ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. మహాకవి కాళోజీ వాక్యాలతో తెలుగులో ప్రసంగాన్ని ప్రారంభించిన తమిళిసై ఆంగ్లంలో తన ప్రసంగాన్ని కొనసాగించారు. దివాలా తీసిన రాష్ట్రాన్ని గట్టెక్కిస్తామని, దుబారా ఖర్చులు చేయబోమని, ఆడంబరాల కు వెళ్లబోమని అన్నారు.నిర్బంధపు పాలన అంతమై ప్రజలు స్వేచ్ఛా వాయువులు పిలుస్తున్నారని గవర్నర్ అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం తప్పక అమలు చేస్తుందని చెప్పారు. గత ప్రభుత్వం కార్పొరేషన్ల పేరిట విచ్చల విడిగా అప్పులు తీసుకుందని చెప్పారు. వ్యక్తి కోసం వ్యవస్థలు, సంస్థలు పనిచేశాయన్నారు. డిస్కంలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై శాఖల వారీగా శ్వేతపత్రం విడుదల చేస్తామని చెప్పారు. హైదరాబాద్ మహానగరాన్ని డ్రగ్స్ ఫ్రీ సిటీగా మార్చుతామని

వివరాలు 2లో..

## గవర్నర్ ప్రసంగంలో కొత్తదనం ఏముంది?
### బీఆర్ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పడం ఏమిటి? అన్న శ్రీహరి
- 2014లోనే తెలంగాణ నిర్బంధం నుంచి విముక్తి అయిందని వ్యాఖ్య
- గవర్నర్‌తో అబద్ధాలు చెప్పించారని విమర్శ

వివరాలు 2లో..

## 9 మంది ఐఏఎస్ అధికారులకు పోస్టింగులు



- ప్రభుత్వం పోస్టింగ్‌లు ఇస్తూ ఉత్తర్వుల జారీ
- వివిధ జిల్లాల్లో బాధ్యతలు కేటాయిస్తూ సీఎస్ శాంతికుమారి ఉత్తర్వుల్లో సంతకం
- 2021 బ్యాచ్ అధికారులకు పోస్టింగులు

వివరాలు 2లో..

## లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తం..
# ఊహించని ఫలితాలుంటాయ్

### లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణలో పొత్తులపై కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్య
### లోక్ సభ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని స్పష్టం చేసిన కిషన్ రెడ్డి
### ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీకి సూచన
### మూడోసారి మోదీ ప్రభుత్వం వస్తోందని ధీమా

వివరాలు 2లో..



సీకే న్యూస్ హైదరాబాద్ : జనసేనకు కటీఫ్ చెప్పేసింది బీజేపీ. లోక్ సభ ఎన్నికల్లో ఒంటరిగానే బరిలోకి దిగుతామని బీజేపీ స్టేట్ చీఫ్ కిషన్ రెడ్డి ఇవాళ జరిగిన ముఖ్యనేతల సమావేశంలో కుండ బద్దలు కొట్టారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనసేనతో కలిసి బీజేపీ పోటీ చేసింది. ఆ పార్టీకి ఎనిమిది స్థానాలను కేటాయించగా.. ఒక్క సెగ్మెంట్ లో కూడా జనసేన అభ్యర్థులకు కనీసం

# గవర్నర్ ప్రసంగంలో కొత్తదనం ఏముంది?

గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో చదివినట్లుగా ఉందని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎద్దేవా చేశారు. ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం ముగిసిన అనంతరం మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. గవర్నర్ ప్రసంగంలో కొత్తదనం ఏమీ లేదన్నారు. గవర్నర్ గతంలో మాట్లాడింది.. ఇప్పుడు మాట్లాడింది ఓసారి సమీక్షించుకోవాలని సూచించారు. గత పదేళ్లుగా తెలంగాణ తిరోగమనంలో ఉన్నట్లు గవర్నర్ ప్రసంగంలో ఉందని, కానీ జాతీయస్థాయిలో మన రాష్ట్రం ఎన్నో అవార్డులు అందుకున్న విషయం గవర్నర్ మరిచిపోయారని ఎద్దేవా చేశారు. హర్యానా, పంజాబ్ రాష్ట్రాలను తలదన్ని తెలంగాణ వరి ఉత్పత్తిలో ముందు నిలిచిందని వ్యాఖ్యానించారు.

తలసరి ఆదాయం గణనీయంగా పెరిగిందని, ఐటీ ఉత్పత్తులు, ఎగుమతుల్లో హైదరాబాద్ బ్రహ్మాండమైన అభివృద్ధి సాధించిందన్నారు. తెలంగాణ ప్రజలు ఇప్పుడే సంతోషపడుతున్నట్లుగా మాట్లాడడం సరికాదన్నారు. పదేళ్లుగా తెలంగాణ ప్రజలు స్వేచ్ఛవాయువులు పీలుస్తుంటే... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే సంతోషంగా ఉన్నారని చెప్పడం ఏమిటి? అని నిలదీశారు. తెలంగాణ నిర్బంధం నుంచి విముక్తి అయిందని గవర్నర్ చెప్పడాన్ని కడియం తప్పుబట్టారు. మెడలు వంచి తెలంగాణ సాధించామని, కానీ గవర్నర్ అబద్ధాలు చెప్పడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. 2014లోనే తెలంగాణ నిర్బంధం నుంచి విముక్తి అయిందని, ఇప్పుడు కావడం ఏమిటి? అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలకు గవర్నర్ తన ప్రసంగంలో ఎలాంటి ప్రణాళికనూ ప్రకటించలేదని విమర్శించారు. అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించిన ఓ రూట్ మ్యాప్ ఉండాల్సిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం... గవర్నర్‌తో అబద్ధాలు చెప్పించిందని విమర్శించారు. గవర్నర్ ప్రసంగంలో దళిత బంధు ప్రస్తావన లేదని, రూ.500 మద్దతు ధర అంశం లేదన్నారు. చూస్తుంటే కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా కనిపించడం లేదన్నారు. ప్రభుత్వం విడుదల చేసే శ్వేతపత్రాలపై తమ నుంచి సరైన సమాధానం ఉంటుందని స్పష్టం చేశారు.

## రాష్ట్రంలో 5 పామాయిల్ పరిశ్రమల స్థాపనపై

# మంత్రి తుమ్మల తొలి సంతకం

- మొదటి పేజి తరువాయి

ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ మిల్లుల స్థాపన ఎంతగానోఉపయోగపడుతుందన్నారు.తెలంగాణలో ఆయిల్ పామ్ సాగుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని మంత్రి తుమ్మల అన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పంట సాగు కు అనుకూలంగా ఉన్నాయన్నారు. పామాయిల్ సాగు రైతు మూలధన పెట్టుబడి పెంచుతుందన్నారు. ఉపాధి కల్పన పెంచడంతోపాటు దిగుమతులపై ఆధారడటాన్ని తగ్గిస్తుందన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోకుండా తెగుళ్ల దాడుల ప్రమాదాలను తగ్గించడం వంటివి పామాయిల్ సాగులోనే సాధ్యమవుతుందన్నారు. సుమారు 25 ఏళ్ల నుంచి 30 ఏళ్ల వరకు దిగుబడినిచ్చే దీర్ఘకాలిక పంటగా రైతుకు స్థిరమైన ఆదాయం ఇస్తుందన్నారు. ముడి పామాయిల్ శుద్ధిచేసిన నూనెల ఉత్పత్తి రాష్ట్రానికి, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పన్ను ప్రయోజనాలు అందిస్తుందని పేర్కొన్నారు. పామాయిల్ ప్రాసెసింగ్ మిల్లుల ఏర్పాటుతో రైతులకు ఎల్లవేళలా మార్కెట్ అందుబాటులోకి వస్తుందని తద్వారా..రైతుకు దక్కాల్సిన సొమ్ము చెల్లింపులు త్వరితగతిన పూర్తవుతాయన్నారు. సంప్రదాయ పంటలతో పోలిస్తే పామాయిల్ సాగుతో రైతులు ఎకరాకు రూ. లక్ష వరకు ఆదాయం సమకూరుస్తుందన్నారు. ఇంకా అంతరపంటలతో అదనపు ఆదాయం లభిస్తుందన్నారు. పరిశ్రమల స్థాపనతో ప్రతీ జిల్లాలో ప్రత్యక్ష, పరోక్షఉపాధి సృష్టించవచ్చన్నారు. టీఎస్ ఆయిల్ ఫెడ్ 2023-24 నుంచి ఏటా 40 వేల ఎకరాల విస్తీర్ణం పెంచేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు మంత్రి తుమ్మల తెలిపారు.పామాయిల్ సాగు రైతు జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని..రైతాంగం ఆయిల్ పామ్ సాగువైపు మొగ్గుచూపేందుకు అధికార యంత్రాంగం దిశానిర్దేశం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# ఆ ఆరుగురికి లూప్ లైన్ తప్పదా..? రేవంత్ నిర్ణయంపై సస్పెన్స్!



ఇటీవల పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను బదిలీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం కీలక పోస్టుల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నది. గత ప్రభుత్వ వైఫల్యాలు, అవకతవకలు, అవినీతి ఆరోపణలను దృష్టిలో పెట్టుకుని మంత్రులకు సైతం వ్యూహాత్మకంగా బాధ్యతలు అప్పజెప్పిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు ఆయా శాఖల కార్యదర్శుల నియామకం విషయంలోనూ లోతుగా స్టడీ చేసి నిర్ణయాలు తీసుకుంటున్నారు. సమర్థతతో పాటు నిబద్ధత, చిత్తశుద్ధి, హార్డ్ వర్క్ తదితరాలను ప్రామాణికంగా తీసుకుంటున్నారు. ఈ క్రమంలో గత ప్రభుత్వ హయాంలో దీర్ఘకాలం పాటు పనిచేసిన సీనియర్ ఐఏఎస్ అధికారుల విషయంలో రేవంత్ ఎలా వ్యవహరిస్తారన్నది సచివాలయ వర్గాల్లోనే ఆసక్తికరంగా మారింది.

### వారికి లూప్ లైన్ తప్పదా?

ప్రభుత్వ మార్పుతో గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి అంటకాగిన కొందరు సీనియర్ బ్యూరోక్రాట్ల పోస్టింగ్ లపై ప్రస్తుతం జోరుగా చర్చ నడుస్తోంది. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రికి కార్యదర్శిగా వ్యవహరించి స్మితా సభర్వాల్ మిషన్ భగీరథ స్కీమ్‌తో పాటు గ్రామీణాభివృద్ధి లాంటి అంశాలలో సీఎంఓ తరఫున బాధ్యతలు చూశారు. ఇప్పుడు ఇరిగేషన్ డిపార్టుమెంటుకు సైతం అదనపు బాధ్యతలు చూస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఆమెను ఎక్కడకు బదిలీ చేస్తారన్నది సస్పెన్స్ గా మారింది.

మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ వ్యవహరించిన టైమ్‌లో ఆయనకు అన్నీ తానై వ్యవహరించిన అరవింద్ కుమార్ ఇకపైన లూప్‌లైన్‌లోకి వెళ్ళక తప్పదని, ఔటర్ రింగు రోడ్డు వ్యవహారంలో ఆయన వ్యవహారశైలిపై గతంలోనే రేవంత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినందున ఇప్పుడు ఎలాంటి పోస్టింగ్ ఇస్తారన్న చర్చ జరుగుతున్నది. అలాగే కేటీఆర్ నిర్వహించిన ఐటీ, పరిశ్రమల శాఖకు దాదాపు పదేండ్లుగా కార్యదర్శిగా వ్యవహరించేన ప్రస్తుత స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్ విషయంలోనూ సచివాలయం సర్కిళ్లలో చర్చలు జరుగుతున్నాయి. ఐటీ మంత్రిగా దుద్దిళ్ల శ్రీధర్ బాబు నిన్న నిర్వహించిన సమావేశంలో ఐటీ శాఖకు సంబంధించిన అంశాలపై రివ్యూ చేశారు.

అధికారులు సరైన సమాచారం ఇవ్వకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగానే ఇప్పటి ప్రభుత్వంపై బురదజల్లే తీరులో మీడియాకు ఇన్‌పుట్స్ అందించి రాయిస్తున్నారన్న ఆరోపణలు రావడంతో దీన్ని ఆ మీటింగులో మంత్రి ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో ఆయనను కూడా లూప్‌లైన్‌లోకి బదిలీ చేయవచ్చన్న వార్తలు వినిపిస్తున్నాయి. జలమండలికి దీర్ఘకాలంగా ఎండీగా వ్యవహరించిన దానకిషోర్, వ్యవసాయ శాఖకు కార్యదర్శిగా, కమిషనర్‌గా వ్యవహరిస్తున్న రఘునందన్‌రావు, ప్రస్తుతం రెవెన్యూ శాఖకు ముఖ్య కార్యదర్శిగా ఉన్న నవీన్ మిట్టల్ తదితరులను కూడా బదిలీ చేసే అవకాశాలు ఉన్నాయన్నది సీనియర్ అధికారుల వాదన. అయితే వీరిని ప్రభుత్వం లూప్ లైన్ లోనే ఉంచుతుందా లేకా వేరే ఇతర బాధ్యతల్లోకి మారుస్తుందా అనేది తేలాల్సి ఉంది.

### సీఎస్, డీజీపీ పోస్టులపై ఉత్కంఠ

బాధ్యతలు చేపట్టాక క్రమంగా అధికారుల బదిలీలు, వారికి పోస్టింగ్ లపై చక చక నిర్ణయాలు తీసుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి.. మిగతా పోస్టులపై కూడా కూడా విస్తృతంగా కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో గత ప్రభుత్వంలో నియమించబడిన సీఎస్ శాంతికుమారి విషయంలో రేవంత్ రెడ్డి డిసిషన్ ఏంటో తెలియాల్సి ఉంది. కేసీఆర్ సర్కార్ నియమించిన డీజీపీ అంజనీ కుమార్ పై సీఈసీ సస్పెన్షన్ వేటు వేయడంతో ఆయన స్థానంలో రవీ గుప్తా డీజీపీగా వ్యవహరిస్తున్నారు. అయితే ఇటీవలే అంజనీకుమార్ పై విధించిన సస్పెన్స్ ను ఈసీ ఎత్తివేసింది. దీంతో సీఎస్, డీజీపీ పోస్టులను యధావిధిగా కొనసాగిస్తారా లేక వారి స్థానంలో కొత్తవారిని నియమిస్తారా అనేది ఆసక్తిగా మారింది. ప్రభుత్వం మారిన నేపథ్యంలో కొంత మంది సీనియర్లు ఈ రెండు పోస్టులపై ఆసక్తితో ఉన్నట్లు చర్చ జరుగుతున్న వేళ రేవంత్ రెడ్డి వీరినే కొనసాగిస్తారా లేక మార్చివేస్తారా అనేది వేచి చూడాలి.

# సింగరేణి గెలవాలి.. మంత్రి శ్రీధర్‌బాబు దిశానిర్దేశం






అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్.. ఈ నెల 27న జరగబోయే సింగరేణి ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. అన్ని డివిజన్లలో కాంగ్రెస్ పార్టీకి అనుబంధంగా ఉన్న ఐఎన్‌టీయూసీని గెలిపించుకునేలా పార్టీ తరఫున ప్లానింగ్ జరుగుతున్నది. సుమారు 15 అసెంబ్లీ, ఐదు పార్లమెంటు సెగ్మెంట్ల పరిధిలో సింగరేణి గనులు, కార్మికులు ఉన్నందున అసెంబ్లీ ఎన్నికల తరహాలోనే గెలవాలని కాంగ్రెస్ భావిస్తున్నది.

ఇందుకోసం మంథని ఎమ్మెల్యేగా ఉన్న మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఐఎన్‌టీయూసీ నేతలతో చర్చలు జరుపుతున్నారు. సింగరేణి విస్తరించిన ప్రాంతాలకు చెందిన ఎమ్మెల్యేలకూ దిశానిర్దేశం చేశారు. గత రెండుసార్లు వరుసగా బీఆర్ఎస్‌కు అనుబంధంగా ఉన్న గోదావరి బొగ్గు గని కార్మిక సమాఖ్య విజయం సాధించడంతో ఈసారి కాంగ్రెస్‌కు అనుబంధంగా ఉన్న సంఘాన్ని గెలిపించాలని ఆయన స్పష్టం చేశారు.

ప్రతీ నాలుగేండ్లకోసారి ఎన్నికలు జరిగే ఆనవాయితీ ప్రకారం 2021లో జరగాల్సి ఉన్నా కరోనా కారణంగా వాయిదా పడింది. దీంతో చివరకు హైకోర్టు జోక్యం చేసుకోవడంతో డిసెంబరు 27న ఎన్నికల ముహూర్తం ఖరారైంది. మొత్తం 11 డివిజన్లలోని సుమారు 40 వేల మంది కార్మికులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. కార్మికుల సమస్యలు, డిమాండ్ల సాధన కోసం గుర్తింపు పొందిన కార్మిక సంఘాన్ని ఎన్నుకోవడం కోసం ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. గుర్తింపు పొందిన కార్మిక సంఘంతో మాత్రమే సింగరేణి యాజమాన్యం చర్చలు జరుపుతుంది. ఇందుకోసం బీఆర్ఎస్ అనుబంధ సంఘానికి ఉన్న గుర్తింపును ఈసారి కాంగ్రెస్‌కు అనుబంధంగా ఉన్న ఐఎన్‌టీయూసీ చేతిలోకి తీసుకోవాలని భావిస్తున్నది.

1990వ దశకం నుంచి ఇప్పటివరకు ఆరుసార్లు ఎన్నికలు జరగ్గా మూడుసార్లు ఏఐటీయూసీ (సీపీఐకి అనుబంధ కార్మిక సంఘం), రెండుసార్లు బీఆర్ఎస్‌కు అనుబంధంగా ఉన్న సంఘం, ఒకసారి కాంగ్రెస్‌కు అనుబంధంగా ఉన్న సంఘం గెలిచాయి. ఈసారి కూడా గెలవాలనే ధీమాతో పది రోజుల ముందు నుంచే కాంగ్రెస్ కసరత్తు మొదలుపెట్టింది.

## తెలంగాణలో బీఆర్ఎస్ కనుమరుగు

- మొదటి పేజి తరువాయి

పెట్టులాంటి సమాధానం ఇచ్చారని చెప్పారు. నెహ్రూ నుంచి రాహుల్ వరకు అందరూ ఓబీసీ వ్యతిరేకులేనని లక్ష్మణ్? చెప్పారు. దక్షిణ, ఉత్తర భారతం అంటూ కాంగ్రెస్ విభజించే ప్రయత్నం చేస్తోందని ఫైర్ అయ్యారు. ఉత్తర భారత ఓటర్లను కించపరిచేలా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారన్నారు. ద్రవిడ, ఆర్య అంశాన్ని తెరమీదకు తెచ్చి కాంగ్రెస్ పబ్బం గడువుకుంటుందని విమర్శించారు. మోదీ నేతృత్వంలో మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. బీజేపీ దక్షిణాది రాష్ట్రాలకు సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు.

## యశోదా ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయిన మాజీ సీఎం కేసీఆర్

- మొదటి పేజి తరువాయి

డిసెంబరు 7న కేసీఆర్ యర్రవల్లిలోలని తన ఫాంహౌస్ లో కాలు జారి పడిన సంగతి తెలిసిందే. కుటుంబ సభ్యులు హైదరాబాదు యశోదా ఆసుపత్రికి తరలించగా, వైద్యులు ఆయన ఎడమకాలి తుంటి ఎముకకు శస్త్రచికిత్స నిర్వహించారు.

## 9 మంది ఐఏఎస్ అధికారులకు పోస్టింగులు

తెలంగాణలో తొమ్మిది మంది ఐఏఎస్‌లకు రాష్ట్ర ప్రభుత్వం పోస్టింగ్‌లు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు వివిధ జిల్లాల్లో బాధ్యతలు కేటాయిస్తూ సీఎస్ శాంతికుమారి ఉత్తర్వుల్లో సంతకం చేశారు. హన్మకొండ అడిషనల్ కలెక్టర్‌గా రాధికా గుప్తా, ములుగు అడిషనల్ కలెక్టర్‌గా పి.శ్రీజ, నిర్మల్ అడిషనల్ కలెక్టర్‌గా ఫైజాన్ అహ్మద్, రాజన్న సిరిసిల్ల అడిషనల్ కలెక్టర్‌గా పి.గౌతమి, జనగామ అడిషనల్ కలెక్టర్‌గా పర్మర్ పింకేశ్ కుమార్, మహబూబాబాద్ అడిషనల్ కలెక్టర్‌గా లెనిన్ వత్సల్ తొప్పో, మహబూబ్‌నగర్ అడిషనల్ కలెక్టర్‌గా శివేంద్ర ప్రతాప్, వనపర్తి అడిషనల్ కలెక్టర్‌గా సంచిత్ గంగ్వార్, జయశంకర్ భూపాలపల్లి అడిషనల్ కలెక్టర్‌గా కదిరవన్‌లకు పోస్టింగ్‌లు ఇచ్చింది. 2021 బ్యాచ్ అధికారులకు ప్రభుత్వం పోస్టింగులు ఇచ్చింది.

## లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తం.. ఊహించని ఫలితాలుంటాయ్

- మొదటి పేజి తరువాయి

డిపాజిట్లు దక్కించుకునే ఓట్లు రాలేదు. దీంతో పొత్తుతో పెద్దగా ప్రయోజనం లేకపోయిందని బీజేపీ డిసైడ్ అయ్యింది.

### అత్యధిక స్థానాల్లో గెలుపే లక్ష్యం

ఎంపీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలవడమే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుదామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి పార్టీ ముఖ్యనేతలకు పిలుపునిచ్చారు. లోక్ సభ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని, సర్వే సంస్థల అంచనాలకు మించి అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తామని చెప్పారు. పార్లమెంటు ఎన్నికలకు సన్నద్ధం చేయడంలో భాగంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఈ నెలాఖరున రాష్ట్రానికి వస్తారని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ తో సమాంతరంగా బీజేపీ పోటీలో ఉంటుందని చెప్పారు. తెలంగాణలో రాజకీయంగా ఎదిగేందుకు బీజేపీకి మంచి అవకాశాలున్నాయని చెప్పారు.

రేపటి నుంచి తెలంగాణలో వికసిత్ భారత్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని చెప్పారు. కొత్తగా ఎన్నికైన 8 మంది బీజేపీ ఎమ్మెల్యేలు రాష్ట్రంలోని అన్ని ఉమ్మడి జిల్లాల్లో పర్యటిస్తారని తెలిపారు. దేశంలో మూడో సారి నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏర్పడబోతోందని చెప్పారు. పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెట్టాలని, అన్ని కమిటీల నియామకాలను పూర్తి చేయాలని కిషన్ రెడ్డి ముఖ్యనేతలకు సూచించారు.

## అప్పుల కుప్పగా తెలంగాణ

- మొదటి పేజి తరువాయి

అన్నారు. ఉద్యోగలా భర్తీకి పెద్దపీట వేస్తామని, టీఎస్పీఎస్సీ ద్వారా రెండు లక్షల కొలువులను త్వరలో భర్తీ చేస్తామని చెప్పారు. మెగా డీఎస్సీ ప్రకటించి టీచర్ పోస్టులను భర్తీ చేస్తామని చెప్పారు.

### అప్పుల ఊబిలోనే అన్ని శాఖలు

రూ.81,516 కోట్ల అప్పుల్లో డిస్కంలు
రూ.50,275 కోట్ల నష్టాల్లో విద్యుత్ పంపిణీ సంస్థలు
సివిల్ సప్లైస్ కార్పొరేషన్ అప్పు రూ.56 వేల కోట్లు
ఆ కార్పొరేషన్ నష్టాలు 11 వేల కోట్ల
కార్పొరేషన్ల పేరిట విచ్చల విడిగా రుణాలు
ఆర్థిక క్రమశిక్షణ లేదు.. వ్యవస్థ గాడి తప్పింది
వ్యక్తుల కోసం వ్యవస్థలు, సంస్థలు పనిచేశాయి
విచ్చల విడిగా దుబారా ఖర్చులు చేశారు

### ఇవి చేస్తం

ఆర్థిక పరిస్థితిపై త్వరలోనే శ్వేతపత్రం
దివాలా తీసిన రాష్ట్రాన్ని మెరుగు పరుస్తం
టీఎస్పీఎస్సీ ద్వారా 2 లక్షల కొలువులు
త్వరలో మెగా డీఎస్సీని కూడా ప్రకటిస్తం
రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తం
ఇకపై డ్రగ్స్ ఫ్రీ సిటీగా హైదరాబాద్
భూమాత ద్వారా భూ సమస్యల పరిష్కారం

# చర్ల వెంకటాపురం ప్రధాన రహదారి పై ఆటో యూనియన్ మహాధర్నా రాస్తారోకో

**సీకే న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండల ప్రతినిధి ప్రశాంత్.డిసెంబర్15 :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని బోదాపురం గ్రామంలో చర్ల వెంకటాపురం ప్రధాన రహదారి లో ఆటో యూనియన్ ఆటోలతో మహాధర్నా రాస్తారోకో చేయబడ్డారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఫ్రీ బస్సులు పథకం పెట్టడం ద్వారా మా ఆటోలు ఎవరు ఎక్కటం లేదు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కూడా ఆటోలను ఖాళీగా తిప్పడం జరుగుతుంది. కనీసం డీజిల్ వరకు కూడా డబ్బులు రావడం లేదు. మా ఆటోలకు %జువీ×% కట్టడం కూడా కష్టంగా ఉంటుంది. మా ఆటోవాళ్ల బతుకులు రోడ్డున పడ్డాయి. మమ్ములను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని. ఆటో యూనియన్ అధ్యక్షుడు గంగిని బోయిన కృష్ణ మాట్లాడుతూ మా ఆటో వలన ఆదుకోవాలని ఆంధ్రాలో జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం తెలంగాణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో వాళ్లకి 12000 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా వల్ల భారీ ఎత్తున బస్సులు లారీలు కార్లు భారీగ వాహనాలు నిలిచిపోయినాయి. అదేవిధంగా బస్సులో



ప్రయాణం చేస్తున్న మహిళలు బస్సులు సమయానికి రావటం లేదని. రహదారులు సక్రమంగా లేవని . ఈ రహదారిలో బస్సులు ఎక్కువగా నడపాలని , రహదారులు బాగు చేయాలని ప్రభుత్వాన్ని కోరుకున్నారు . ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శులు ఆటో కార్మికులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే సామాజిక న్యాయం.

- దళితనేతను సభాపతిగా ఎన్నుకోవడం గర్వకారణం.
- శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు అభినందనలు.
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదములు.
- జాతీయ మాల మహానాడు పినపాక నియోజకవర్గం ఇంచార్జ్,
- బూర్గంపాడు మండల అధ్యక్షులు పిల్లి రవి వర్మ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 15,** గత ప్రభుత్వాలు సామాజిక న్యాయాన్ని పాటించలేదని, ముఖ్యంగా దళిత సామాజిక వర్గానికి అనుకున్న స్థాయిలో పదవులు లభించలేదని తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దళిత నేత మాల సామాజిక వర్గానికి చెందిన గడ్డం ప్రసాద్ కుమార్ ను శాసనసభ స్పీకర్ గా ఎన్నుకోవడం గొప్ప విషయం అని ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జాతీయ మాలమహానాడు తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని జాతీయ మాల మహానాడు పినపాక నియోజకవర్గం ఇంచార్జ్, బూర్గంపాడు మండల అధ్యక్షులు పిల్లి రవివర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఉద్యమంలో దళితుల పాత్ర కీలకమని ముందుండి పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఇదే సందర్భంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత దళిత సామాజిక వర్గానికి ఏ పదవులలో ఆశించిన స్థాయిలో సామాజిక న్యాయం జరగలేదనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధిగా ఒక ఎంపీటీసీ స్థాయి నుంచి అంచలంచలుగా ఎదుగిన దళిత జాతి ముద్దుబిడ్డ మాల సామాజిక వర్గానికి చెందిన గడ్డం ప్రసాద్ కుమార్ ని శాసనసభ సభాపతి గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడాన్ని హరిస్తూ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈనిర్ణయాన్ని స్వాగతిస్తూ కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి మరొకసారి జాతీయ మాలమహానాడు తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పిల్లి రవివర్మ తెలిపారు.

# చిన్నారి మేధ నాట్యానికి ఫిదా.

- ముక్కోటి ఉత్సవాలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన మేధా నాట్యం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 15,**భారత దేశ సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచే నాట్య నృత్యంలో భద్రాచలం పట్టణానికి చెందిన చిన్నారి మేధా విశేషంగా రాణిస్తుంది. విద్యార్థి దశలో కేవలం విద్యకే ప్రాధాన్యతమిస్తూ మన దేశ సంస్కృతి సంప్రదాయాలను మర్చిపోతున్న రోజుల్లో విద్యతో పాటు సాంస్కృతి కలల పై కూడా ఉన్న మక్కువతో భర్త నాట్యాన్ని నేర్చుకుంటూ అతి చిన్న వయసులోనే కళా వేదికలపై ప్రదర్శన నిర్వహిస్తున్న మేధా నాట్యాన్ని చూస్తే ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే. భద్రాచలం పట్టణంలో అంగరంగ వైభవంగా కొనసాగుతున్న ముక్కోటి అధ్యయనోత్సవాలలో భాగంగా ప్రతిరోజు సాయంత్రం నాలుగు గంటల నుండి మిధుల స్టేడియంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలలో చిన్నారి మేధా ప్రదర్శించిన నృత్యం పలువురుని ఆకట్టుకుంది. అతి చిన్న వయసులోనే నృత్యాన్ని ప్రదర్శించడమే కాక మేధా చూపిస్తున్న హావభావాలు సాంస్కృతిక ప్రియులను కట్టిపడేస్తుంది. చిన్నారులను దేశ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే నాట్య నృత్యం వైపు ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను ప్రతి ఒక్కరి ఈ సందర్భంగా అభినందించాల్సిందేనని పలువురు అభిప్రాయ పడుతున్నారు. చిన్న వయసులోనే నాట్య నృత్యంలో ప్రతిభను కనబరుస్తున్న మేధా భవిష్యత్తులో విద్యతో పాటు నాత్య నృత్యంలో కూడా రానిచాలని పట్టణ ప్రముఖులు జిఎస్ శంకర్రావు ఆకాంక్షించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా మేధా నృత్యాన్ని శంకర్రావు ప్రత్యేకంగా అభినందించారు.

# బోనగిరి ఎమ్మెల్యేని కలసి శుభాకాంక్షలు తెలిపిన మొగిలి పాక కాంగ్రెస్ నాయకులు.




**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 15.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలి పాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల కోర్ కమిటీ సభ్యులు మామిడి సత్తిరెడ్డి. గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య గౌడ్ ఆధ్వర్యంలో.

ఈరోజు బోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నివాసంలో కలుసుకొని శాలువాతో సన్మానంచేసి పూల బోకి అందించి శుభాకాంక్షలు తెలిపినారు.

ఈ కార్యక్రమంలో మొగిలిపాక కాంగ్రెస్ సభ్యులు జయసింహారెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ పి ఆపరేటర్స్ సూటబుల్ జాబ్ అగ్రిమెంట్ అమలు చేయించాలి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 15,**
తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షులు వి ప్రభాకర్ రావు వినతి పత్రం అందజేసిన మణుగూరు ఏరియా ఆపరేటర్స్.
సింగరేణి వ్యాప్తంగా వివిధ ఓపెన్ కాస్ట్ గనులలో పనిచేస్తున్న ఈపి ఆపరేటర్ల సూటబుల్ జాబ్ కు సంబంధించి కేంద్ర కార్మిక శాఖ అధికారుల సమక్షంలో గత రెండేళ్ల క్రితం హైదరాబాదులో సింగరేణి యాజమాన్యంతో కార్మిక సంఘాలు చేసుకున్న అగ్రిమెంట్ అమలు చేయించాలని కోరుతూ మణుగూరు ఏరియా ఈపీ ఆపరేటర్ల ఆధ్వర్యంలో శుక్రవారం నాడు సింగరేణి గుర్తింపు ఎన్నికల ప్రచారం నిమిత్తం ఓసి-2 పిట్ మీటింగ్ లో పాల్గొన్న సందర్భంగా టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షులు వి ప్రభాకర్ రావుకి ఆపరేటర్లు సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఆపరేటర్స్ నాయకులు నా సర్ పాషా మాట్లాడుతూ ఈ పి ఆపరేటర్ల సూటబుల్ జాబ్ కు సంబంధించి అగ్రిమెంట్ అయి రెండేళ్లు గడుస్తున్నా ఒప్పందం అమలు కాకపోవటంతో సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న అనేక మంది అనారోగ్యానికి గురైన ఆపరేటర్లు జనరల్ మజ్దూర్లుగా డి ప్రమోట్ అయ్యారని అగ్రిమెంట్ అమలు అయి ఉంటే ఈపీ ఆపరేటర్ల డెసిగ్నేషన్ కొనసాగుతూనే డాక్టర్ల సూచన మేరకు సూటబుల్ జాబ్ ఇచ్చే అవకాశం ఉండేదని అగ్రిమెంట్లో సంతకాలు పెట్టిన టీబీజీకేఎస్ తో పాటు అన్ని జాతీయ కార్మిక సంఘాల నాయకులను కలిసి సమస్యను విన్నవించుకుంటున్నామని ఇప్పటికైనా కార్మిక సంఘాలు స్పందించి ఆపరేటర్లకు న్యాయం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో టీబీజీకేస్ నాయకులు షేక్ అబ్దుల్ రవూఫ్, వీరభద్రయ్య,చిట్టి వెంకటేశ్వర్ రెడ్డి, కాపా శివాజీ, సిహెచ్ అశోక్, ఐ శంకర్, బాబులాల్, ఆపరేటర్స్ యస్ డి నా సర్ పాషా, శనిగరపు కుమారస్వామి, మేకలఈశ్వర్ , జానకి ప్రసాద్,ఎండి అహ్మద్,సుదర్శన్, బుచ్చిరెడ్డి, ఎం సురేష్ ,యం శ్రీనివాస్,యాకయ్య, ఏ లక్ష్మీ నారాయణ, ఎండీ హుస్సేన్ ఖాన్, పోదెం శ్రీనివాస్, రాజేంద్ర ప్రసాద్, సిహెచ్ శ్రీనివాస్, పూజారి అర్జునరావు, మేకల కేశవ స్వామి, యూనస్, మహి వీకెంధర్, రవిశంకర్, ఎం నాగరాజు, అజీమియా, ఇసాక్,సతీష్, ఎన్ రమేష్, భూక్యా అంజి, యం నాగరాజు, దేవేందర్,నిర్మల్, రాధా కృష్ణ,దరిసా రమేష్, దొరయ్ రాజ్,పెరుమాళ్ ,భూక్యా రామకృష్ణ ఆకుల కృష్ణారావు,ఖుద్బుద్దిన్, భూక్య కిషన్, గొల్ల రవి, ఎస్ నాగరాజు,సాయిబాబు, తాజుద్దీన్, జానీ , ప్రతాపరెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కిన్నెరసాని పథకం కార్మికులకు అండగా ఉంటాం.

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 15,** కొత్తగూడెం పట్టణానికి త్రాగునీరందిస్తున్న కిన్నెరసాని నీటి ప్రాజెక్టులో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యల పరిస్కారానికి కృషి చేస్తామని, కార్మికులకు కమ్యూనిస్ట్ పార్టీ అండగా ఉంటుందని సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా స్పష్టం చేశారు. సుదీర్ఘకాలంగా ఈ ప్రాజెక్టులో పనిచేస్తున్న కార్మికులు పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు శ్రమిస్తున్నారని, వీరికి అధికారులు శ్రమకుతగిన వేతనం సకాలంలో అందించాల్సిన అవసరం ఉందన్నారు. కనీస వేతనాలు, చట్టపరమైన హక్కులు అమలయ్యే విదంగా అధికారులపై వత్తిడి తెస్తామని అన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గెడ్డాడు నగేష్, కార్మికులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ప్రియాంక అల్లా ని మర్యాదపూర్వకంగా కలిసిన కాపు సీతామాలక్ష్మి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 15,**కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అద్వర్యంలో పురపాలక సంఘ వైస్ చైర్ పర్సన్, బి ఆర్ ఎస్ వార్డు కౌన్సిలర్స్ కొత్తగూడెం కలెక్టరు కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కొత్తగూడెం పురపాలక సంఘములో వివిధ గ్రాంటుల ద్వారా చేపట్టు చున్నటువంటి వర్కులలో ప్రస్తుతము కొన్ని వర్కులు పెండింగ్ లో ఉన్నాయని మరికొన్ని వర్కులు కౌన్సిల్ ఆమోదము పొంది టెండరు ప్రక్రియ పూర్తీ కాలేదని, 36 వార్డులలో మంచినీటి సమస్య ఏర్పడకుండా ఉండుటకు గాను వార్డుకు 2 లక్షలను కౌన్సిల్ ఆమోదము తెలిపియున్నారని అట్టి పనులను, పలు అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాలను యుద్ధ ప్రతిపాదికతన పూర్తీ చేయుటకు గాను తగు చర్యలు తీసుకోనవలసినదిగా కోరడం జరిగినదని, ఈ విషయమై పట్టణ సమస్యలను మరియు అభివృద్ధి పనులను త్వరగతిన పూర్తీ చేయుటకు గాను జిల్లా కలెక్టరు సానుకూలంగా స్పందించారని కాపు సీతాలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, వైస్ చైర్ పర్సన్ వేల్పుల దామోదర్, బి ఆర్ ఎస్ వార్డు సభ్యులు కొలపురి ధర్మరాజు, పరమేష్ యాదవ్, వేముల ప్రసాద్, అంబుల వేణు గోపాల్, బండి నరసింహారావు, రుక్మధర్ బండారి, వై.శ్రీనివాస రెడ్డి, బలిసేట్టి సత్యభామ, గుమ్మడేల్లి కల్యాణి, కూరపాటి విజయ లక్ష్మి మరియు కొత్తగూడెం పట్టణ బిఆర్ఎస్ నాయకులు యూసుఫ్, బలసేట్టి సుందర్ రాజ్, మధ శ్రీరాములు,మోరె రమేష్, గుమ్మడేల్లి దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు.

తెలిపిన వలిగొండ మండల నాయకులు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 15.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు మెట్టు కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు బోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి తన నివాసంలో శుభాకాంక్షలు తెలిపినారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి మంగళారపు వెంకట్ రెడ్డి ఉపాధ్యక్షులు శివరాత్రి సాయిలు సభ్యులు ముత్యాలు కందుల నరేష్ వడ్లకొండ నరసింహా ఆరూరు ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు పాల్గొన్నారు.

# నెహ్రూ కప్ నిర్వహణలో యువత భాగస్వాములు కావాలి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 15,**
భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో డిసెంబర్ 26 నుంచి జనవరి 7 వరకు నిర్వహించనున్న 28 వ నెహ్రూ కప్ అంతరాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల నిర్వహణలో యువత భాగస్వామ్యం కావాలని నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి పిలుపునిచ్చారు.
భద్రాచలంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డిసెంబర్ 26,27 తేదీలలో స్నేహపూర్వక మ్యాచులు ఉంటాయని పేర్కొన్నారు. 28 నుంచి వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే క్రీడా జట్లతో పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈసారి మొత్తం 24 టీములు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.
టోర్నమెంట్ విజయవంతం చేయటానికి అన్ని వర్గాల ప్రజల సహకారం తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి మడిపల్లి నాగార్జున, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుమ్ములూరి శ్రీనివాస్, కోశాధికారి కుంచాల సదానందం ( సిద్దు ), సభ్యులు పాషా,లల్లు,ఆర్.కె, పప్పు ప్రసాద్,చందు,గోపి, తేజ తదితరులు పాల్గొన్నారు

## ఆదివాసీ కుటుంబాలకు అండగా దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధ.రేగులగండి లో రగ్గుల పంపిణీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), డిసెంబర్ 15,**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం కూనవరం గ్రామపంచాయతీ పరిదిలోని ఆదివాసీ గ్రామం అయిన రేగుల గండిలో దానధర్మా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ గంటా రాధా 65 కుటుంబాల కు శుక్రవారం రంగుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గంట రాధా మాట్లాడుతూ దానధర్మ ట్రస్ట్ సేవలు నిరంతర ప్రక్రియ అని పేదవారికి ఏ కష్టం వచ్చినా ట్రస్టు ద్వారా ఆదుకుంటామని మా ట్రస్టుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ చలికి వణుకుతున్న మా కుటుంబాలకు దానధర్మ ట్రస్ట్ చైర్మన్ గంటా రాధక్క మా బాధను అర్థం చేసుకొని మాకు రగ్గులు పంపిణీ చేసి మా కుటుంబాలకు అండగా నిలబడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ గా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య






**సికే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 15 :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ గా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఎన్నికయ్యారు.ఆయనతో పాటు మరో ముగ్గురు ఎమ్మెల్యేలను విప్ లుగా అపాయింట్ అయ్యారు.ఈ మేరకు శుక్రవారం గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్.. ప్రభుత్వ విప్ లను అపాయింట్ చేశారు.దీనికి సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వం వెల్లడించింది.ప్రభుత్వ విప్ లుగా నియామకం కావడంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తో పాటు మరో ముగ్గురు విప్ లను కలసి శాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు...

## ఫిషర్ మెన్ చైర్మన్ గా సామల ధర్మరాజు,వైస్ చైర్మన్ గా జానికిరాములు

- అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 15 :**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిషర్ మెన్ చైర్మన్ గా సామల ధర్మరాజు,వైస్ చైర్మన్ గా జానకిరాములు నియామకైయ్యారు.కాగా జానకి రాములు సీపీఐ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా వారి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారికి అభినందనలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్,జిల్లా అధ్యక్షుడు బండారు నారాయణ,సైదాపూర్ గ్రామ ఉపసర్పంచ్ దుంబ్బల వెంకట్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకుడు శిక ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలికా శిశు సాధికారత క్లబ్బుల ఏర్పాటుతో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి....





### జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే

**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 15 :**బాలికా శిశు సాధికారత క్లబ్బుల ఏర్పాటుతో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే అధికారులకు సూచించారు.శుక్రవారం నాడు అయన సంబంధిత అధికారులతో సమావేశమై బాలిక శిశు సాధికారత క్లబ్బుల ఏర్పాటు, కార్యక్రమాలపై సమీక్షిస్తూ...జిల్లాలో 100 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు,కస్తూరిబా విద్యాలయాలు,మోడల్ పాఠశాలల్లో బాలికా శిశు సాధికారత క్లబ్బులు ఏర్పాటు చేయాలని తెలిపారు.ఒక సాధికారత క్లబ్బులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చైర్మన్ గా,మహిళా టీచర్ గర్ల్ చైల్డ్ ఫ్రెండ్లీ టీచర్ గా ఉంటారని, 10 నుండి 12 మంది బాలికలు మెంబర్స్ గా ఉంటారని, ఒక డాక్టర్, ఒక మహిళా కానిస్టేబుల్ లేదా షీ టీం ఉంటారని తెలిపారు.ప్రతి నెల ఒక సమావేశం ఏర్పాటు చేసి ఇబ్బందికర పిల్లల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించడం,వారికి ఇబ్బందికరమైన పరిస్థితులు రాకుండా అవగాహన కలిగించే కార్యక్రమాలు చేపట్టాలని, బాలికలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ పట్ల వివరించాలని, బాలికలకు ఏర్పడే సమస్యల పట్ల ఎవరిని సంప్రదించాలనే విషయంపై అవగాహన కలిగించాలని తెలియజేస్తూ జెండర్, జీవన నైపుణ్యాల పట్ల అవగాహన కలిగించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రతి పాఠశాలలో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 నెంబర్ తెలిసేలా ప్రదర్శించాలని సూచించారు.కార్యక్రమంలో ఏసిపి వెంకట్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి అన్నపూర్ణ,జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి రమణి, జెండర్ ఈక్వాలిటీ కోఆర్డినేటర్ నిర్మల జ్యోతి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ పై అవగాహన సదస్సు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 15,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ మెడికల్ కళాశాల నందు శుక్రవారం జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాల్వంచ డీఎస్పీ వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ర్యాగింగ్ చేయడమనేది మంచి విద్యార్థి లక్షణం కాదని, ర్యాగింగ్ చేయడం వల్ల ఎదుటివారు మానసికంగా చాలా ఇబ్బందులు పడతారని, అదేవిధంగా ర్యాగింగ్ చేయడం వల్ల చట్టపరమైన సమస్యలు ఎదుర్కొని ర్యాగింగ్ చేసిన విద్యార్థులు కూడా ఇబ్బందులకు గురవుతారని, ఇలాంటి చర్యలకు ఏ విద్యార్థి కూడా పాల్పడవద్దని సూచించారు. భిన్న ప్రాంతాలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసించడం కోసం ఇక్కడికి వచ్చారు కాబట్టి అందరూ ఒక కుటుంబంలా కలిసిమెలిసి ఉండాలని, తోటి విద్యార్థులను ఇబ్బంది పెట్టడం, మానసికంగా ఒత్తిడికి గురి చేయడం అనేది చాలా బాధాకరమైన విషయమన్నారు. ర్యాగింగ్ అనే విష సంస్కృతి వల్ల ర్యాగింగ్ కు గురైన విద్యార్థి మానసిక వేదనకు గురై ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ఇలాంటి సంఘటనలు జరుగుతుండడం దురదృష్టకరమని, తోటి విద్యార్థుల పట్ల నైతికత లేకుండా ప్రవర్తించడం మంచి పద్ధతి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. షీ టీమ్ ఎస్ ఐ రమాదేవి మాట్లాడుతూ ర్యాగింగ్ కు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని, క్రిమినల్ కేసులలో ఉన్న విద్యార్థులకు భవిష్యత్తులో చదువు విషయంలోనూ, విదేశాలకు వెళ్లే విషయంలోనూ, ప్రభుత్వ ఉద్యోగాలు పొందే విషయంలోనూ సమస్యలు తలెత్తి భవిష్యత్తు విచ్ఛిన్నమవుతుందని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి మొదటగా విద్యాసంస్థలో అడుగుపెడితే అతను నూతన విద్యార్థి అవుతాడని,ఇక్కడికి అందరూ అలాగే వచ్చిన వారెనని, ఆ విషయాన్ని గుర్తుంచుకొని జూనియర్లను ఆదరించాలని, వారికి వచ్చే సమస్యలను సీనియర్లుగా పరిష్కరించాలని అంతేతప్ప సీనియర్లే వారి పట్ల సమస్య కాకూడదన్నారు. ఏ విద్యార్థి వ్యసనాలకు బానిసై భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని, వ్యసనాలకు దూరంగా ఉండాలని చెడు అలవాటులకు దూరంగా ఉండాలని కోరారు. చట్టాలు బలోపేతం చేయబడ్డాయని, ర్యాగింగ్ పాల్పడితే ర్యాగింగ్ చట్టం ప్రకారం కఠినమైన శిక్షలు ఉంటాయని,జరిమానాలతో పాటు గరిష్టంగా 10 సంవత్సరాల వరకు జైలు శిక్షలు తప్పవని హెచ్చరించారు. సమస్యలు వస్తే పై అధికారులకు తెలియజేయాలని,సమస్యలని తలుచుకొని కుంగిపోవద్దని ధైర్యంగా ముందుకు సాగాలని కోరారు. ప్రతి ఒక్క విద్యార్థి ఇతరులకు ఆదర్శంగా ఉండాలని, తల్లిదండ్రుల కలలను, ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని నెరవేర్చాలని, మంచి విద్యార్థిగా పేరు తెచ్చుకోవాలని, కళాశాలకు, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు. అలాగే ఇక్కడి నుండి వైద్యులుగా పట్టాలు పొంది సమాజానికి,పేదలకు మంచి సేవలు అందించాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో పాల్వంచ సర్కిల్ ఇన్ స్పెక్టర్ రాఘవయ్య, ఏ హెచ్ టి యు వి శ్రీనివాసరావు, కాలేజీ ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాంధీపార్క్ ని సందర్శించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



**సి కె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) డిసెంబర్ 15:**చౌటుప్పల పట్టణ కేంద్రంలోని చిన్న కొండూరు రోడ్డు లో ఉన్నగాంధీ పార్క్ ని శుక్రవారం మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సందర్శించారు. గాంధీ పార్క్ లో నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.గాంధీ పార్క్ ని సుందరీకరణగా తీర్చిదిద్ది. ప్రజలు సేద తీర్చుకోవడానికి అనుగుణంగా రూపకల్పన చేయాలని సంబంధిత అధికారులకు కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్ కె.భాస్కర్ రెడ్డి, నాయకులు తాడూరి పరమేష్, బొబ్బిళ్ళ మురళి, దాచేపల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ



**సి కె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) డిసెంబర్ 15:**చౌటుప్పల పట్టణ కేంద్రంలోని పురపాలక సంఘం కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు పాల్గొని తన చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఎమ్మార్వో ఎస్ హరికృష్ణ, ఆర్ఐ సుధాకర్ రావు,వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్స్ ఎండి బాబా షరీఫ్, కొరగొని లింగస్వామి, బత్తుల రాజ్యలక్ష్మి, బండమీది మల్లేష్, ఆలే నాగరాజు, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, సుల్తాన్ రాజు, గోపగొని లక్ష్మణ్, ఉబ్బు వెంకటయ్య,అంతటి బాలరాజు, దండ అరుణ్ కుమార్, బొడిగ బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# భూదాన్ భూమికి సర్వే హద్దులు ఏర్పాటు

**సికే న్యూస్ చౌటుప్పల్ మండల్ ప్రతినిధి (శ్రీనివాస్) డిసెంబర్ 15**
చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని సర్వేనెంబర్ 174 ,175 లోని రెండెకరాల భూదాన్ భూమికి సంబంధించి సర్వే నిర్వహించి అధికారులు శుక్రవారం హద్దులను గుర్తించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్ బాబు, సుల్తాన్ రాజు పాల్గొని మాట్లాడుతూ నిరుపేదలకు చెందాల్సిన భూదాన్ భూమిని ఒక బడా రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆక్రమించి భూదాన్ భూమికి సంబంధంలేని ఇతర సర్వే నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసి పేద ప్రజలను మోసం చేసి విక్రయించడం జరిగిందని తెలిపారు. సదరు వ్యాపారి నిరుపేదలను మోసం చేసి కోట్ల రూపాయలు కొల్లగొట్టారని అన్నారు. చట్టవిరుద్ధంగా దురాక్రమణానికి గురి అయిన భూదాన్ భూమిని కాపాడి కోట్ల విలువ చేసే ప్రజల ఆస్తి కాపాడాలని స్థానిక తహసిల్దార్ కి ఫిర్యాదు చేయగా శుక్రవారం ఆర్ఐ సుధాకర్ రావు, సర్వేయర్ మురళి ఇట్టి



భూమిని సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. భూ అక్రమ దారులపై పీడియఫ్ ద్వారా కేసు నమోదు చేసి పేద ప్రజలకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు లింగయ్య, శాంత, దానంత, బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, అర్ధ వెంకట్ రెడ్డి

**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) డిసెంబర్ 15:**యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం అస్సోనిగూడెం గ్రామంలో నిరుపేద కుటుంబమునకు చెందిన ఎస్ కే అమీర్ పాష కుటుంబానికి గృహ నిర్మాణానికి జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి 50,000 రూపాయలు, జిల్లా కాంగ్రెస్ నాయకులు అర్ధ వెంకట్ రెడ్డి 25,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య , మండల యుత్ అధ్యక్షుడు మాధగోనీ శేఖర్ గౌడ్, జిల్లా నాయకులు చేన్నగోని అంజయ్య, నాగారం ఎంపీటీసీ, జైకేసారం ఎంపిటిసి మందుల శ్రీశైలం, జై కేసారం గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల నాయకులు ,యువజన నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ గ్రూప్ 1 అధికారుల సంఘం ..

సి కే న్యూస్ : తెలంగాణ గ్రూప్ 1 ఆఫీసర్స్ అసోసియేషన్ తరఫున తెలంగాణ నూతన ముఖ్యమంత్రి గా పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారిని మర్యాద పూర్వకం గా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ గ్రూప్ 1 ఆఫీసర్స్ అసోసియేషన్ అద్యక్షులు మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి హన్మంతు నాయక్ మరియు ఇతర నేతలు చౌడారపు శ్రీధర్, భవాని, శశి శ్రీ, జయశ్రీ, హరికిషన్, లింగ్యా నాయక్, యూనూస్,అఖిలేష్ రెడ్డి, మైత్రి ప్రియ తదితరులు.

రాష్ట్ర ప్రభుత్వం తో సమన్వయం చేసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వ సమగ్రాభివృద్ధి లో తమ వంతు పాత్ర పోషిస్తామని గ్రూప్ 1 అధికారుల సంఘం అద్యక్షుడు మామిండ్ల చంద్ర శేఖర్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి తెలిపారు.అతి త్వర లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి గ్రూప్ 1అధికారుల సమస్య లైన టాస్ ఏర్పాటు, అదనపు కలెక్టర్ల అంశం తదితర అంశాల పరిష్కార సాధన కై మళ్లీ ఒక్క సారి సమావేశమవుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్ ,ప్రధాన కార్యదర్శి హన్మంతు నాయక్ విన్నవించారు.



# ఎమ్మెల్యే కుంభం ని మర్యాదపూర్వకంగా కలిసిన ఉపసర్పంచ్ ల ఫోరం



వలిగొండ సి కే న్యూస్: భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలుపొంది ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆయనకు తన నివాసంలో ఉప సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మెట్టు కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మంగళారపు వెంకట్ రెడ్డి ఉపాధ్యక్షులు శివరాత్రి సాయిలు సభ్యులు వడ్లకొండ నరసింహ ముత్యాలు కందుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 21 నుండి మేడారం మహా జాతర

ఏర్పాట్లు కోసం 75 కోట్ల నిధుల విడుదల




సి కే న్యూస్ :దేశంలోనే ప్రసిద్ధి చెందిన ఆదివాసీ గిరిజన జాతరగా ములుగు జిల్లాలోని మేడారం జాతరకు పేరు ఉంది

- నాలుగు రోజుల పాటు వనమంతా జనమై వన దేవతలను దర్శించుకుంటారు
- తెలుగు రాష్ట్రాలు సహా చత్తీస్ ఘడ్, మహారాష్ట్ర, జార?ండ్ తదితర రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారు
- దీంతో నాలుగు రోజులపాటు మేడారం పరిసరాలు కోలాహలంగా మారతాయి
- జంపన్న వాగులో స్థానాలు ఆచరించి తల్లులను దర్శించుకుని బంగారాన్ని (బెల్లం) కానుకలుగా సమర్పించి మొక్కలు చెల్లించుకుంటారు
- ప్రతి రెండేళ్లకోసారి మేడారం మహా జాతర వైభవంగా సాగుతుంది
- వచ్చే ఏడాది ఫిబ్రవరి 21 నుండి 24 వరకూ ఈ మహా జాతర జరగనున్నది
- కోటిన్నర మందికి పైగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న ఈ జాతర కోసం ? 75 కోట్లతో 21 శాఖల అధికారులు ప్రతిపాదనలను సిద్ధం చేసి సర్కార్ కు పంపినా ఎన్నికల కారణంగా అది ఆమోదం కాలేదు
- తాజాగా రాష్ట్ర ప్రభుత్వం మేడారం జాతర కోసం ? 75 కోట్ల విడుదలకు ఆమోదం తెలపడంతో ఇక జాతర పనులు వేగవంతం కానున్నాయి
- 2022లో మేడారం జాతర జరగగా మళ్లీ 2024లో నిర్వహించనున్నారు
- ఈ మేరకూ ఫిబ్రవరి 14న మాఘశుద్ధ పంచమి రోజున మండే మెలిగే, గుడి శుద్దీకరణ క్రతువుతో జాతర ప్రారంభం అవుతుంది
- జాతరలో మొదటి రోజు కన్నేపల్లి గ్రామం నుండి సారలమ్మను గద్దెపైకి తీసుకొని వస్తారు
- తర్వాతి రోజున చిలకలగుట్టపై కొలువుదీరిన సమక్కను తీసుకొని వచ్చి గద్దెపై ప్రతిష్టాపన చేస్తారు
- మూడవ రోజున భక్తులు గిరిజన తల్లులైన సమ్మక్క – సారలమ్మలను భక్తితో కొలుస్తారు
- మరుసటి రోజున అమ్మవార్లు తిరిగి వన ప్రవేశం చేస్తారు
- నాలుగు రోజులపాటు జరిగే ఈ మహా జాతరకు కోట్లాది జనం వస్తుండగా జాతరకు జాతీయ హోదా కల్పించాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది
- జంపన్నవాగు వద్ద భక్తుల కోసం స్థాన ఘట్టాలు మేడారానికి దారి తీసే రహదారులను బాగు చేయాల్సి ఉంది మంచినీటి సరఫరా పారిశుధ్యంపైన దృష్టి సారించాలి
- వైద్య శిబిరాలు, 24 గంటల విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఆటంకం లేకుండా ఏర్పాటు చేయాలి
- మహా జాతరకు కనీసం 6 నెలల ముందుగానే ఏర్పాట్లు జరగాల్సి ఉన్న ఎన్నికల నిర్వహణ కారణంగా ఆలస్యమైంది
- ప్రస్తుతమైతే జాతరకు కేవలం రెండు నెలలే సమయం ఉంది దీంతో గడువులోగా పనులు పూర్తి చేయడం అధికారులకు పెద్ద సవాలుగా మారనుంది.

# ప్రభుత్వ హాస్పిటల్స్ ల్లో నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలి



- కమ్యూనిటీ ఏరియా హాస్పిటల్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి
- జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య

సి కే న్యూస్ :జనగాంశుక్రవారం నాడు, కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో ప్రభుత్వ ఆసుపత్రుల్లో నార్మల్ డెలివరీలు, ప్రజలకు అందుతున్న ప్రజా వైద్యంపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని జిల్లా ఆసుపత్రి, ఎంసిహెచ్, జఫర్ గడ్, స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, బచ్చన్నపేట ఏరియా ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పక్కాగా నార్మల్ డెలివరీలు ప్రోత్సహించాలని అందుకు వైద్య సిబ్బంది గ్రామ, వార్డు స్థాయిలలో పక్క ప్రణాళికతో పని చేయాలని సూచించారు.జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో షెడ్యూల్ ప్రకారము వైద్య తరగతులు నిర్వహించి కళాశాలలో కావలసిన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.ప్రభుత్వ వైద్య శాలలో ఆత్యాధునిక వైద్య సౌకర్యాలు కల్పించినందున ప్రజలకు వాటిపై అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు తీసుకొనుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు.గ్రామాల్లో పట్టణాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది పనిచేయాలని సూచించారు.ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ నిరంతర వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందిని ఆయన ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాలరావు, కమ్యూనిటీ ఏరియా హాస్పిటల్ డాక్టర్, పి.సుగుణాకర్ రాజు, డాక్టర్ అనురాధ, డిప్యూటీ డిఎంహెచ్వోలు, డాక్టర్ రవీందర్, డాక్టర్ అశోక్, డాక్టర్ భాస్కర్, డాక్టర్ సుధీర్, డాక్టర్ మల్లికార్జున్, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ కరుణాకర్ రాజు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్స్ పాల్గొన్నారు,

# పోలీస్ అధికారి పోలీస్ వాహనంలో ముందు సీట్లోనే కూర్చోవాలి

సైబరాబాద్ కమీషనరేట్




సి కే న్యూస్ :తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీస్ శాఖలో భారీ మార్పులు చేశారు.ఈ నేపథ్యంలో సైబరాబాద్ కమిషనరేట్ కు కొత్తగా వచ్చిన సైబరాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అవినాష్ మహంతి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ మీడియా సమావేశంలో సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి మాట్లాడుతూ.పోలీస్ వాహనంలో ప్రయాణించే ప్రతి ఒక్క పోలీస్ అధికారి ముందు వాహనంలోని డ్రైవర్ ప్రక్కన ఉన్న సీటు లోనే కూర్చోవాలని అని ఆదేశాలు జారీ చేశారు.ఈ మీడియా సమావేశంలో సి.పి అవినాష్ మహంతి అలాగే ఎల్లపుడు పోలీస్ లు ప్రజలకు అందుబాటులో ఉండాలి అని.పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఒక్క అర్జీ దారుని ఫిర్యాదు స్వీకరించి త్వరగా కేసుని పరిష్కారం చేయాలని సైబరాబాద్ పరిధిలోగల పోలీస్ స్టేషన్ల అధికారులకు సూచించారు.అలాగే సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో గల భార్ అండ్ రెస్టారెంట్లు,వైన్ షాపులు,హోటల్స్ మరియు టిఫిన్ సెంటర్లు సైబరాబాద్ కమిషనరేట్ పోలీసులు చెప్పిన సమయంలోనే నిర్వహించాలని పోలీస్ అధికారులకు సూచించారు.ముఖ్యంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంది దీని మీద దృష్టి పెట్టి ఈ సమస్యకు పరిష్కారం చూపాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.ఎవరైనా సరే సైబరాబాద్ పోలీసులు జారీ చేసిన ఉత్తర్వులను ఉల్లంఘిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సైబరాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అవినాష్ మహంతి మీడియా ముఖంగా మాట్లాడారు.

# శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న: ఉప్పల శ్రీనివాస్ గుప్త..



ఎల్బీనగర్, సి కే న్యూస్ : ఎల్బీనగర్ నియోజకవర్గం సాయి నగర్ నాగోల్ డివిజన్ లో జరిగిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అయ్యప్ప స్వామి దీవెనలు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నిండుగా ఉండాలని అందరూ సుభిక్షంగా ఉండాలని చెప్పి అయ్యప్పను కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిరణ్, పిల్లాయిపల్లి నర్సింగరావు, దళిత సంఘం నాయకులు, అయ్యప్ప స్వామి భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ



చౌటుప్పల్ సి కే న్యూస్ :చౌటుప్పల పట్టణ కేంద్రంలోని పురపాలక సంఘం కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు పాల్గొని తన చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఎమ్మార్వో ఎస్ హరికృష్ణ, ఆర్ఐ సుధాకర్ రావు,వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్స్ ఎండి బాబా షరీఫ్, కొరగొని లింగస్వామి, బత్తుల రాజ్యలక్ష్మి, బండమీది మల్లేష్, ఆలే నాగరాజు, కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి, సుల్తాన్ రాజు, గోపగొని లక్ష్మణ్, ఉబ్బు వెంకటయ్య,అంతటి బాలరాజు, దండ అరుణ్ కుమార్, బొడిగ బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# భూదాన్ భూమికి సర్వే హద్దులు ఏర్పాటు



చౌటుప్పల్ సి కే న్యూస్ :చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని సర్వేనెంబర్ 174 ,175 లోని రెండెకరాల భూదాన్ భూమికి సంబంధించి సర్వే నిర్వహించి అధికారులు శుక్రవారం హద్దులను గుర్తించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్ బాబు, సుల్తాన్ రాజు పాల్గొని మాట్లాడుతూ నిరుపేదలకు చెందాల్సిన భూదాన్ భూమిని ఒక బడా రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆక్రమించి భూదాన్ భూమికి సంబంధంలేని ఇతర సర్వే నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసి పేద ప్రజలను మోసం చేసి విక్రయించడం జరిగిందని తెలిపారు. సదరు వ్యాపారి నిరుపేదలను మోసం చేసి కోట్ల రూపాయలు కొల్లగొట్టారని అన్నారు. చట్టవిరుద్ధంగా దురాక్రమాణానికి గురి అయిన భూదాన్ భూమిని కాపాడి కోట్ల విలువ చేసే ప్రజల ఆస్తి కాపాడాలని స్థానిక తహసిల్దార్ కి ఫిర్యాదు చేయగా శుక్రవారం ఆర్ఐ సుధాకర్ రావు, సర్వేయర్ మురళి ఇట్టి భూమిని సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. భూ అక్రమ దారులపై పీడియఫ్ ద్వారా కేసు నమోదు చేసి పేద ప్రజలకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు లింగయ్య, శాంత, దానంత, బుచ్చి రాములు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మేనిఫెస్టో చదివినట్టు ఉంది - ఎమ్మెల్యే కడియం శ్రీహరి



సి కే న్యూస్ :గవర్నర్ ప్రసంగంలో కొత్తదనం లేదని మాజీమంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే శ్రీ కడియం శ్రీహరి అన్నారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ. అభివృద్ధికి ఎంచుకున్నమార్గం ఏమిటో చెప్పలేదన్నారు.కాంగ్రెస్ మేనిఫెస్టో చదివినట్టుగా ఉందన్నారు.లి పదేళ్లలో తెలంగాణ సాధించిన అభివృద్ధిని విస్మరించారని, తిరోగమన దిశలో తెలంగాణ ఉన్నట్టు చెప్పే ప్రయత్నం చేశారని శ్రీ కడియం శ్రీహరి గారు అన్నారు.నీతి ఆయోగ్ ప్రశంసలు, కేంద్ర ప్రభుత్వ అవార్డులను విస్మరించారని, ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్, ఐటీ ఎగుమతుల్లో సాధించిన ప్రగతిని గవర్నర్ చెప్పడం మరచిపోయారని ఆయన అన్నారు. లితెలంగాణ నిర్బంధం నుంచి విముక్తి అయింది అని గవర్నర్ చెప్పడం సరికాదన్నారు. ఆమె స్థాయికి తగదన్నారు. గవర్నర్ అబద్దాలు చెప్పడం దురదృష్టకరమని కడియం అన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ మెదలు వంచి తెలంగాణ సాధించుకున్నారని, 2014 లోనే తెలంగాణ నిర్బంధం నుంచి విముక్తం అయ్యిందన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ఎలా అమలు చేస్తారో చెప్పలేదని, దళిత బంధు ప్రస్తావన లేదని, రైతుల పంటలకు బోనస్ గురించి మాట్లాడ లేదన్నారు.

# నరేంద్రమోదీ నిర్దేశిస్తున్న రాజనీతి

'మీరు నేతగా ఎన్నికయ్యారు. ముందు వరుసలోకి వెళ్లండి' అని 2021 సెప్టెంబర్‌లో గుజరాత్ లో జరిగిన బీజేపీ శాసనసభా పార్టీ సమావేశంలో చివరి వరుసలో ఉన్న భూపేంద్ర భాయి పటేల్‌కు ఒక ఎమ్మెల్యే చెప్పారట. 'నేనిప్పుడు నేతనే కదా' అని భూపేంద్ర భాయి అంటే, 'మీరు మొత్తం శాసనసభా పార్టీకే నేతగా ఎన్నికయ్యారు.. అంటే మీరే ముఖ్యమంత్రి..' అని ఆ ఎమ్మెల్యే చెప్పడంతో ఆయన ఉబ్బితబ్బిబ్బయ్యారు. చప్పట్ల మధ్య తేరుకుని ముందుకు వెళ్లారు. 'అరే, ముందే తెలిసి ఉంటే కనీసం మంచి షర్టైనా తొడుక్కుని వచ్చే వాడిని కదా..' అని ఆయన అన్నారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ లలో కూడా ఇప్పుడు ఇలాంటి సీన్‌లే కనపడ్డాయి.. మధ్యప్రదేశ్ శాసన సభా పార్టీ సమావేశంలో మొదటి వరుసలో శివరాజ్ సింగ్ చౌహాన్, కైలాష్ విజయ్ వర్గీయ, ప్రహ్లాద్ సింగ్ పటేల్ లాంటి హేమాహేమీలు కూర్చుని ఉన్నారు. మూడో వరుసలో కూర్చుని ఉన్న మోహన్ యాదవ్‌కు తననే శాసన సభా పార్టీ నేతగా ఎన్నుకుంటారని ఏ మాత్రం అంచనా లేదు. 'అసలు మా ఇంట్లో కనీసం చర్చ కూడా లేదు' అని ఆయన కుటుంబ సభ్యులు మీడియాతో చెప్పారు. మధ్యప్రదేశ్‌లో పార్టీని బలోపేతం చేసి, లాడ్లీ యోజన వంటి అనేక పథకాలను సమర్థంగా అమలు చేసిన శివరాజ్ సింగ్ చౌహాన్‌కు తనకు ఈ సారి ముఖ్యమంత్రి పదవి లభించదని రెండు రోజుల ముందే తెలిసింది. 'అందరికీ రామ్ రామ్' అంటూ చేతులు జోడించి ఉన్న తన ఫోటోతో ఆయన ట్వీట్ చేసి వీడ్కోలు చెప్పారు. ఛత్తీస్‌గఢ్‌లో 15 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న రమణ్ సింగ్‌ను శాసనసభలో స్పీకర్‌గా వెళ్లమని చెబితే ఆయన కిమ్మనకుండా సరేనన్నారు. ఆ రాష్ట్రంలో ఎవరూ ఊహించని విధంగా ఒక ఆదివాసీ నేత విష్ణుదేవ్ సాయిని సిఎంగా ప్రకటించడంతో నేతలంతా ఆశ్చర్యపోయారు. అన్నిటికన్నా ఆశ్చర్యకరంగా రాజస్థాన్‌లో మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన భజన్‌లాల్ శర్మను ముఖ్యమంత్రి పదవి వరించింది. అక్కడ బలమైన నేతగా అందరూ పరిగణించే వసుంధరా రాజే నోటి ద్వారానే భజన్‌లాల్ పేరును చెప్పించారు! మంగళవారం ఉదయం వరకూ వసుంధరా రాజే ముఖ్యమంత్రి పదవి కోసం చేయని ప్రయత్నమంటూ లేదు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డాకు ఫోన్ చేసి తనకు కనీసం ఒక ఏడాది వరకైనా ముఖ్యమంత్రి పదవి ఇప్పించాలని కోరారు. కాని నడ్డా తానేమీ చేయలేనని నిస్సహాయత వ్యక్తం చేశారని సమాచారం. కావాలంటే స్పీకర్ పదవి చేపట్టమని నడ్డా కోరితే రాచకుటుంబానికి చెందిన వసుంధర అందుకు నిరాకరించారు. నిజానికి ఆమెకు గత ఏడాది ఉపరాష్ట్రపతి పదవి ఇచ్చేందుకు బీజేపీ అధిష్ఠానం సుముఖత వ్యక్తం చేసింది కాని వసుంధరా రాజే అందుకు ఒప్పుకోకుండా రాష్ట్ర రాజకీయాల్లోనే ఉంటానని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఒకసారి తప్పించాలని నిర్ణయించిన తర్వాత హరిహర బ్రహ్మాదులైనా అడ్డుకోగలరా? మోదీ మాట విని ఉంటే వసుంధరా కనీసం రాజ్యసభ చైర్మన్‌గా నైనా కాలక్షేపం చేసి ఉండేవారు. ఇప్పుడు తన భవిష్యత్ ఏమిటో ఆమెకే తెలియదు.మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో కొత్త ముఖాలు వచ్చిన తర్వాత బీజేపీలో ఆడ్వాణీ హయాంలో వెలుగులోకి వచ్చిన నేతల తరం దాదాపు ముగిసినట్లే. వసుంధరా రాజే, శివరాజ్ సింగ్ చౌహాన్, రమణ్ సింగ్ ముగ్గురూ ఆడ్వాణీ హయాంలో పార్టీలో ఎదిగినవారే. ఇప్పుడు మోదీ మంత్రివర్గంలో ఉన్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ భవిష్యత్ ఏమిటో 2024 ఎన్నికల తర్వాత తేలుతుంది. మూడు ఉత్తరాది రాష్ట్రాల్లో జరిగిన ఈ పరిణామం బీజేపీలో జరుగుతున్నదేమిటో మరింత స్పష్టం చేసింది. ముఖ్యమంత్రి పదవుల్లో నరేంద్రమోదీ ఎవర్ని కావాలంటే వారినే కూర్చోపెట్టగలరని, ఎక్కడ కూర్చోమంటే అక్కడ కూర్చునే కీలుబొమ్మనే ముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారని, ఎలాంటి హేమాహేమీలనైనా తీసి పారేయగలరని తేలిపోయింది. 'భృత్యస్య భృత్య ఇతిమాం స్మరలోక నాథ' అని కులశేఖర ఆళ్వార్ ముకుంద మాలలో భగవంతుడిని కీర్తించినట్లే తనను ఆమోదించిన వారినే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుర్తిస్తారన్న విషయం పార్టీ నేతలకు తెలిసిపోయింది. బహుశా కేంద్రం నుంచే రాష్ట్రాల్లో పరిపాలన సాగించడానికి తనకు అనుకూలమైన యంత్రాంగాన్ని రాష్ట్రాల్లో ఏర్పర్చుకోవాలని మోదీ నిర్ణయించినట్లు కనపడుతోంది. పైకి డబుల్ ఇంజన్ సర్కార్ అని ప్రధానమంత్రి ఎంతగా చెబుతున్నప్పటికీ ఒకరకంగా దేశమంతటా ఒకే ఇంజన్ సర్కార్ సాగేందుకు ఆయన చర్యలు తోడ్పడుతున్నాయి. మోదీ అనుసరిస్తున్న ఈ వ్యవహార శైలి ఆయనకు లోక్ సభ ఎన్నికల్లో ఉపయోగపడుతుందా? తానొక్కడే సర్వం తానై అన్నట్లుగా అరివీర భయంకరుడిలా దేశంలో ప్రచారం చేస్తుంటే మిగతా నేతలంతా చప్పట్లు కొడుతూ తాను మూడోసారి ప్రధాని అయ్యేందుకు దోహదం చేస్తారా అన్నది వేచి చూడాల్సి ఉన్నది. ప్రజాస్వామ్యంలో అతి ఆధిపత్య ధోరణి బెడిసికొట్టే అవకాశాలు కూడా లేకపోలేదని అనేక సందర్భాల్లో రుజువైంది. కాంగ్రెస్ అలా వ్యవహరించే మొదటికే మోసం తెచ్చుకున్నది. అయినప్పటికీ మూడు ఉత్తరాది రాష్ట్రాల్లో బీజేపీ గెలుపుతో దేశంలో రాజకీయ పరిణామాలు మోదీకి అనుకూలంగా మారుతున్నాయనుకుంటే మరో రెండు పరిణామాలు కూడా దేశంలో మోదీ అనుకూల వాతావరణాన్ని ఏర్పర్చే అవకాశాలు ఉన్నాయి. జమ్ము%--%కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దును సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం సమర్థించడం మోదీ నిర్ణయాలకు తిరుగులేదన్న విషయాన్ని మరింత స్పష్టం చేసింది. కశ్మీర్‌లో జరిగిన హింసాకాండను, మానవ హక్కుల ఉల్లంఘనను సత్యపూర్వకంగా అంగీకరించి, వాటిని సరిదిద్ది సుహృద్భావ వాతావరణం ఏర్పర్చేందుకు సత్య శోధన, సమన్వయ కమిషన్ ఏర్పర్చాలని జస్టిస్ కౌల్ స్వతంత్రంగా ఇచ్చిన తీర్పు చెప్పుకోదగ్గదే కాని దాన్ని మోదీ ప్రభుత్వం అమలు చేసే అవకాశాలు లేవు. ఈ దేశంలో కులం పేరిట, మతం పేరిట జరిగిన అత్యాచారాలు, మారణ హోమాలు ఎన్నో. పాత గాయాల్ని గెలికి, సత్యపూర్వకంగా అంగీకరించే ప్రాయశ్చిత్తం చేసుకునే ధైర్యం అధికారంలో ఉన్న వర్గాలకు ఉంటుందా? ఏమైనా కశ్మీర్ తీర్పును తమ విధానాల పట్ల తీర్పుగా ప్రచారం చేసేందుకు బీజేపీ నేతలు వెంటనే రంగంలోకి దిగారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్వయంగా ఆగమేఘాలపై వ్యాసం రాసి ఇది ప్రతీ భారతీయుడు గర్వించే తీర్పుగా అభివర్ణించారు, దేశంలోని అన్ని భాషలకు, ప్రాంతాలకు చెందిన దాదాపు అన్ని పత్రికలు ఈ వ్యాసాన్ని ప్రచురించడం సాధారణమైన విషయం కాదు. బీజేపీకి సంబంధించి మరో ముఖ్యపరిణామం జనవరి 22న అయోధ్యలో రామాలయాన్ని ప్రారంభించడం. ఈ ప్రారంభోత్సవానికి ముఖేశ్ అంబానీ, రతన్ టాటా, గౌతమ్ అదానీ, సచిన్ టెండుల్కర్, విరాట్ కోహ్లీలతో పాటు పలువురు సినీతారలను, న్యాయమూర్తులను, శాస్త్రవేత్తలను, సాహితీవేత్తలను, కనీసం 50 దేశాల ప్రతినిధులను ఆహ్వానించి బృహత్తర ఘట్టంగా నిర్వహించబోతున్నారు. 2024 ఎన్నికలకు కశ్మీర్, రామమందిరం అంశాలు తమకు ఎనలేని ప్రయోజనాలు చేపట్టేందుకు వీలుగా బీజేపీ వాటిని మార్కెటింగ్ చేసుకోబోతున్నదన్న విషయంలో సందేహం లేదు. ఈ నేపథ్యంలో బీజేపీని ప్రతిపక్షాలు, ముఖ్యంగా కాంగ్రెస్ ఎదుర్కోగలదా అన్నది చర్చనీయాంశం. మూడు రాష్ట్రాల్లో పరాజయం తర్వాత బీజేపీతో ముఖాముఖి తలపడే స్థానాలపై కాంగ్రెస్ తన శక్తియుక్తులను మరింత బలంగా కేంద్రీకరించాల్సి ఉంటుంది. గత ఎన్నికల్లో బీజేపీతో ముఖాముఖి తలపడిన 190 లోక్‌సభ సీట్లలో బీజేపీ 175 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 15 సీట్లు మాత్రమే సొంతం చేసుకోగలిగింది. ఈ మూడు రాష్ట్రాల్లో బీజేపీ, కాంగ్రెస్‌కూ మధ్య ఓట్ల శాతంలో పెద్ద తేడా లేదని, 2018%--%19లో జరిగినట్లుగా అసెంబ్లీ ఎన్నికలకూ, లోక్‌సభ ఎన్నికలకూ ప్రజలు వేర్వేరుగా ఓటు వేస్తారని యోగేంద్ర యాదవ్ లాంటి సామాజిక శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నప్పటికీ ప్రజల ఆలోచనా విధానాన్ని గణాంకాల ఆధారంగా అంచనా వేయడం సాధ్యం కాదు. మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ దెబ్బతిన్న తర్వాత ఆ పార్టీకి దేశంలో ఇతర పార్టీల అవసరం మరింత స్పష్టంగా కనిపిస్తోంది. ఇతర ప్రతిపక్షాలు కూడా ఈ పరిణామాలతో ఆత్మ రక్షణలో పడ్డాయి. కాంగ్రెస్, ఇండియా కూటమిలోని ఇతర పార్టీలు అహాన్ని వదిలి కలిసికట్టుగా పనిచేయకపోతే మోదీ సారథ్యంలోని బీజేపీని అంత అవలీలగా ఎదుర్కోలేమన్న విషయం అవి గ్రహించినట్లు కనపడుతోంది. మూడు రాష్ట్రాల్లో గెలుపు తర్వాత వచ్చిన మోదీ మరింత కసితో ప్రతిపక్షాలను తొక్కేసేందుకు, విమర్శించిన వారిని ఏరివేసేందుకు ప్రయత్నిస్తారనడంలో సందేహం లేదు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మహువా మొయిత్రాను పార్లమెంట్ నుంచి బహిష్కరించిన తీరు మోదీ ప్రభుత్వ ఆధిపత్య ధోరణికి, విమర్శలను సహించలేని తత్వానికి నిదర్శనంగా అనేకమంది భావిస్తున్నారు. గతంలో ఎంపీలను పార్లమెంట్ నుంచి బహిష్కరించినప్పటికీ వారు డబ్బు తీసుకున్న దృశ్యాలు ప్రజల ముందుకు వచ్చాయి. ఇక్కడ అలాంటిదేమీ రుజువు కాలేదు. ఎంపి పోర్టల్ లాగిన్, పాస్‌వర్డ్‌ను ఇతరులతో పంచుకునే విషయంలో పార్లమెంట్ ఎలాంటి నిబంధనలనూ రూపొందించలేదు. ఆమెకు వ్యతిరేకంగా ఎథిక్స్ కమిటీ 480పేజీల నివేదికను సమర్పించడం, దానిపై పెద్దగా చర్చ లేకుండానే అరగంటలోనే ఆమెను బహిష్కరించాలని నిర్ణయించడం ఒక కక్షసాధింపునే సూచి స్తున్నాయి, దానివల్ల ఆమె తప్పు చేసిందనే అభిప్రాయం ఏర్పడడం కన్నా సానుభూతినే కలిగించేందుకు అవకాశాలు ఉన్నాయి. దీనిపై కాంగ్రెస్‌తో సహా ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకం కావడం వారి ఐక్యతకు సంబంధించి సరైన పరిణామమే అని భావించవచ్చు. కాని ఈ ఐక్యత సరిపోదు. బీజేపీని, ముఖ్యంగా మోదీని ఎదుర్కోగల సైద్ధాంతిక బలం, నాయకత్వ శక్తి తమకున్నదని, కొత్త ఆలోచనలతో, కొత్త నాయకత్వంతో ముందుకు రాగలమని కాంగ్రెస్, ప్రతిపక్షాలు నిరూపించుకోగలవా అన్నదే చర్చించాల్సి ఉన్నది.

# స్కూల్ పిల్లలకు లంచ్ లో ఈ పదార్థాలు పెట్టొద్దట..

## ఇన్ స్టంట్ నూడుల్స్ తో అనారోగ్య సమస్యలు

## స్వీట్లు, ఫ్రై చేసిన పదార్థాలను దూరం పెట్టాల్సిందే

## తాజా పండ్లు, కూరగాయలకు లంచ్ బాక్సులో చోటివ్వాలి

## పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సిద్ధం చేయాలంటున్న నిపుణులు



వేసవి సెలవులు ముగిశాయి.. స్కూళ్లు తెరుచుకుని పదిహేను రోజులు కావొస్తున్నా ఇప్పుడిప్పుడే క్లాస్ రూంలు నిండుగా కనిపిస్తున్నాయి. భుజాన బ్యాగు, చేతిలో లంచ్ బాస్కెట్లతో పిల్లలు స్కూళ్లకు వెళుతున్నారు. మరి ఆ లంచ్ బాక్సుల్లో ఏం పెడుతున్నారు.. పిల్లలకు ఇష్టమనో లేక వంటింట్లో హడావుడి వల్లో ఫాస్ట్ ఫుడ్ పెడితే మాత్రం పిల్లలను చేజేతులా అనారోగ్యాల పాలు చేస్తున్నట్లేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నూడుల్స్, స్వీట్లు, ఫ్రై చేసిన పదార్థాలు, రాత్రిపూట మిగిలిన ఆహారం వేడి చేసి పెట్టడం లాంటివి మీ పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని అంటున్నారు. ఇన్ స్టంట్ నూడుల్స్ ను ఇష్టపడని పిల్లలు ఉండరనడంలో అతిశయోక్తి లేదు.. అయితే, మార్కెట్లో అందుబాటులో ఉన్న ఇన్ స్టంట్ నూడిల్స్ లో చాలావరకు కాలరీస్, ఫైబర్, సోడియం సహా పలు రకాల మైక్రోన్యూట్రియెంట్లు తక్కువ మోతాదులో ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. పైగా తరచూ నూడుల్స్ తినడం వల్ల గుండె, కిడ్నీలకు సంబంధించిన అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందంటున్నారు. ఇక నూనెలో బాగా ఫ్రై చేసిన ఆహార పదార్థాలు.. ఫ్రెంచ్ ఫ్రైస్, పొటాటో చిప్స్, ఫ్రైడ్ చికెన్ నగ్గెట్స్ వంటివి పొట్టలోని పేగుల పనితీరుపై చెడు ప్రభావం చూపుతాయట. వీటితో పిల్లలు లావయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని, వారికి అవసరమైన న్యూట్రిషన్ ఫుడ్ తో లంచ్ బాక్స్ సిద్ధం చేయాలని సూచిస్తున్నారు. పిల్లలు కోరుకునే రుచితో పాటు ఆరోగ్యకరమైన ఆహారం సమపాళ్లలో ఉండేలా చూసుకోవాలని అంటున్నారు. తాజా కూరగాయలు, పండ్లు, ప్రొటీన్లతో నిండిన శాండ్ విచ్, పాన్ కేకులు, ఇడ్లీలకు లంచ్ బాక్సుల్లో చోటివ్వాలని సలహా ఇస్తున్నారు.

# మీ పిల్లలు ఊరికే కోపగించుకుంటున్నారా.. అయితే బీపీ కావచ్చు.. చెక్ చేయండి

ప్రపంచంలో అధిక రక్తపోటు సమస్య రోజురోజుకూ పెరిగిపోతోంది. ఇది ఇప్పుడు చిన్నారులకూ వ్యాప్తిస్తుండడం మరింత ఆందోళన కలిగిస్తోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 3% నుంచి 6% మంది పిల్లలు కౌమారదశలో అధిక రక్తపోటు వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారు. మారుతున్న జీవనశైలి దీనికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. అంతే కాకుండా స్థూలకాయం కారణంగా పిల్లలు, యుక్తవయస్కుల్లో చాలా సందర్భాలలో అధిక రక్తపోటు సమస్య కనిపిస్తోంది. 12 నుంచి 16 ఏళ్లలోపు పిల్లల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. అసాధారణ హృదయ స్పందన, తలనొప్పి, శ్వాస తీసుకోవడంలో సమస్యలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఒత్తిడితో కూడిన వాతావరణం, ఆహారంలో సమతుల్యత లోపించడం కూడా కారణమని, కాబట్టి క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడపాలని అంటున్నారు.

**కారణాలు**

జీవనశైలిలో మార్పులు
ఊబకాయం, అధిక శరీర ద్రవ్యరాశి సూచిక లేదా %దీవీ×
ఒత్తిడితో కూడిన వాతావరణం, ఆహారంలో సమతుల్యత లేకపోవడం
పిజ్జా, బర్గర్లు, కూల్ డ్రింక్స్ (శీతల పానీయాలు) అధిక రక్తపోటును కలిగిస్తాయి
మొబైల్ వినియోగం టీనేజర్ల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది



కొందరిలో ఒత్తిడి వల్ల తాత్కాలికంగా వస్తుంది
కొన్ని అధిక రక్తపోటు అనేది బ్రెయిన్ స్ట్రోక్‌కి కూడా దారి తీస్తుందని వైద్యులు చెబుతున్నారు.
అధిక రక్తపోటును నివారించే మార్గాలు
ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడం
మెదడుకు అవసరమైన విశ్రాంతి ఇవ్వడం
అప్రమత్తంగా ఉండటం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం
ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం
పిల్లలు యుక్తవయసులో తల్లిదండ్రుల పర్యవేక్షణలో ఉండడం
అసాధారణ హృదయ స్పందన రేటు, తలనొప్పి, శ్వాస సమస్యల కోసం వైద్యుడిని సంప్రదించాలి.
సమయానికి తినడం
ఆహారంలో కూరగాయలు చేర్చుకోవడం
ఎక్కువ ఉప్పును నివారించడం

# ఈ ఐదు శరీర భాగాల్లో వాపు కనిపిస్తే దేనికి సంకేతమో తెలుసా...!

## అప్పుడప్పుడు శరీర భాగాల్లో వాపు

## తొడలు, పిక్కలు, మడమలు, చేతివేళ్లు, పొట్ట భాగాల్లో వాపు కనిపిస్తే డేంజర్

## లివర్ సిర్రోసిస్ కు సంకేతాలంటున్న వైద్య నిపుణులు

## ఏమాత్రం అజాగ్రత్తగా ఉండరాదని వెల్లడి

మానవ దేహం అనేక సంక్లిష్ట వ్యవస్థల సమాహారం. ఈ వ్యవస్థలో ఎక్కడ అనారోగ్యం తలెత్తినా, అది ఇతర భాగాలపై ప్రభావం చూపుతుంది. మన శరీర భాగాల్లో అప్పుడప్పుడు వాపు కనిపించడం తెలిసిందే. అయితే, ప్రత్యేకించి మన దేహంలోని 5 భాగాల్లో వాపు కనిపిస్తే జాగ్రత్తగా ఉండాల్సిందేనని వైద్య ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. తొడలు, పిక్కలు, మడమలు, చేతి వేళ్లు, పొట్ట భాగాల్లో వాపు కనిపిస్తే దాన్ని తేలిగ్గా తీసుకోరాదు. ఆ వాపులు కాలేయం తీవ్ర అనారోగ్యం బారిన పడిందనడానికి సంకేతాలుగా భావించాల్సి ఉంటుంది. ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడేవారిలో ఈ వాపులు కనిపిస్తాయి. శరీరంలో అత్యంత కీలక అవయవం కాలేయం. ఇది మానవ దేహంలో 500కి పైగా జీవ క్రియలకు తోడ్పాటు అందిస్తుందంటే నమ్మలేం... కానీ ఇది నిజం. తిన్న ఆహారాన్ని జీర్ణం చేయడం, వ్యాధులతో పోరాటం, రక్తం నుంచి విషపూరిత మలినాలను తొలగించడం వంటి అత్యంత కీలక చర్యలను కాలేయం నిర్వర్తిస్తుంది. అలాంటి కాలేయానికి ఏదైనా హాని జరిగితే దాని ఫలితాలు తీవ్రంగా ఉంటాయి. సరైన ఆహారపు అలవాట్లు లేనివారిలో, చెడు తిండ్లు తినేవారిలో, శరీరానికి తగినంత వ్యాయామం లేనప్పుడు, అధిక బరువుతో బాధపడేవారిలో కాలేయం చుట్టూ కొవ్వు పేరుకుపోతుంది. ఈ పరిస్థితిని ఫ్యాటీ లివర్ గా పరిగణిస్తారు. ఫ్యాటీ లివర్ కారణంగా... కాలేయం పనితీరు మందగించి శరీర జీవక్రియలు అస్తవ్యస్తం అవుతాయి. సిర్రోసిస్ అనేది ఫ్యాటీ లివర్ లో చివరి దశ. ఇది ప్రాణాంతకమైనది. కాలేయం సిరోసిస్ దశకు చేరుకున్నప్పుడు శరీరంలో ఐదు భాగాల్లో వాపు కనిపిస్తుంది. కాలేయం సరిగా పనిచేయనప్పుడు, పరిమాణంలో మరింత పెరిగినప్పుడు నరాలపై ఒత్తిడి పడుతుంది. కాలేయంలో రక్త సరఫరాకు అవాంతరాలు ఏర్పడతాయి. దాంతో కిడ్నీలకు రక్త సరఫరా తగ్గడం, కిడ్నీలు రక్తంలో పేరుకుపోయిన అధికమోతాదులో ఉన్న లవణాలను తొలగించలేకపోవడం జరుగుతుంది. ఈ కారణంగానే తొడలు, పిక్కలు, మడమలు, పొట్ట, చేతి వేళ్లలో వాపు ఏర్పడుతుంది. చాలామంది పొట్ట ఉబ్బినప్పుడు గ్యాస్ సమస్య అనుకుంటారు. సుదీర్ఘకాలం పాటు పొట్ట ఉబ్బుగా ఉంటే లివర్ సిరోసిస్ కోణంలోనూ దీన్ని పరిశీలించాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. లివర్ సిర్రోసిస్ కు సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే అది క్యాన్సర్ గానూ, లివర్ ఫెయిల్యూర్ గానూ పరిణమించి ప్రాణాలు పోయేందుకు దారితీస్తుంది. అందుకే, ఈ ఐదు శరీర అవయవాల్లో వాపు కనిపిస్తే వెంటనే వైద్యుడ్ని సంప్రదించి, తగిన పరీక్షలు చేయించుకోవాలి.

# నిండుగా దుస్తులు ఎందుకు ధరించలేవు?

అవ్ నీత్ కౌర్ ఇటీవల ట్రెండీగా వినిపిస్తున్న పేరు ఇది. తనదైన అద్భుత నటన.. ఫ్యాషన్ సెన్స్ తో ఈ బ్యూటీ కుర్రకారు గుండెల్లో బలమైన ముద్ర వేసింది. తక్కువ కాలంలో గుర్తింపు తెచ్చుకున్న అందగత్తెల్లో అవ్ నీత్ పేరు చేరింది. అభిమానులు ఎల్లప్పుడూ తన నుంచి సోషల్ మీడియాల్లో కొత్త పోస్ట్‌ల కోసం ఎదురుచూసేలా చేసింది. అవ్నీత్ కౌర్ మోడ్రన్ ఔట్ ఫిట్ లో చాలా హాట్‌గా కనిపిస్తుంది. ఇప్పుడు అలాంటి ఒక డిజైనర్ లుక్ తో అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. కొందరు తన డ్రెస్సింగ్ సెన్స్ ను ప్రశంసిస్తూ ఉన్నా, చాలామంది రకరకాల కారణాలతో ఆమెను ట్రోల్ చేస్తున్నారు. నటి అవ్ నీత్ కౌర్ నిండుగా బట్టలు ఎందుకు వేసుకోదు? అని చాలా మంది నెటిజనులు ప్రశ్నిస్తున్నారు. అవ్ నీత్ ఎప్పుడూ ఎక్స్‌పోజ్ చేయాలా? ప్రతిసారీ హాట్ అండ్ బోల్డ్‌గా కనిపించడానికి ప్రయత్నించాలా? అంటూ ఎదురు ప్రశ్నించారు. మితిమీరి ఎందుకు ఎక్స్‌పోజ్ చేయాలి? సాంప్రదాయబద్ధంగా చీరను ఎందుకు ధరించరు? అంటూ కూడా ప్రశ్నించారు. అయితే అవ్ నీత్ ఇంతకుముందు దీపావళి సందర్భంగా చీరలో కనిపించింది. కానీ టూమచ్ హాట్ గా అందాలను ఎలివేట్ చేయడంతో దానిపైనా నెటిజనులు తీవ్రంగా విమర్శించారు.

తాజాగా జీక్యూ ఇండియా కవర్ షూట్ లో పాల్గొన్న అవ్ నీత్ షేర్ చేసిన మోడ్రన్ లుక్ పైనా ఫ్యాన్స్ ఒక రేంజులో విరుచుకుపడుతున్నారు. జీక్యూ కవర్ పేజీ కోసం అవ్ నీత్ ఫోజులు భంగిమలు హీట్ పెంచాయి. బ్లాక్ కలర్ డిజైనర్ డ్రెస్ లో అవ్ నీత్ కిల్లర్ లుక్ ని చాలా మంది అభిమానులు ప్రశంసించినా, ఒక సెక్షన్ నెటిజనులు మాత్రం యథావిధిగా హాట్ కామెంట్లు చేస్తున్నారు.

**టీవీ నుంచి వెండితెరకు:**

అవనీత్ కౌర్ హిందీ టెలివిజన్ రంగం నుంచి సినీరంగంలో ప్రవేశించింది. కౌర్ మర్దానీలో మీరా పాత్రతో టికు వెడ్స్ షేరులో టికు పాత్రలతో పాపులరైంది. , చంద్ర నందినిలో చారుమతి, అలాద్దీన్‌లో యాస్మిన్ - నామ్ తో సునా హోగా చిత్రాల్లో పాత్రలతో ఆకట్టుకుంది. కౌర్ 2010లో జీ %ట%ఎ% డ్యాన్స్ షో డాన్స్ ఇండియా డాన్స్ లిల్ మాస్టర్స్‌తో తన వృత్తిని ప్రారంభించింది. అవ్ నీత్ సెమీ-ఫైనల్‌కు ముందే ఎలిమినేట్ అయింది. ఆ తర్వాత డ్యాన్స్ కే సూపర్‌స్టార్స్‌లో పాల్గొంది. ఈ వేదికలో ఆమె 'డ్యాన్స్ ఛాలెంజర్స్' బృందంలో చేరింది. కౌర్ 2012లో లైఫ్ ఓకే మేరీ మాతో తన నటనా రంగ ప్రవేశం చేసింది. ఇందులో ఆమె జిల్మిల్ పాత్రను పోషించింది. ఆ తర్వాత %టూాదీ ఎ% తేధే హై పర్ తేరే మేరే హైన్‌లో నటించింది.



2012లో, కలర్స్ %ట%ఎ% సెలబ్రిటీ డ్యాన్స్ రియాలిటీ షో ఝలక్ దిఖ్లా జాలో పాల్గొంది, అక్కడ ఆమె దర్శీల్ సఫారీతో పోటీ పడింది. ఈ షోలో కనిపించిన అతి పిన్న వయస్కురాలు ఆమె.

తరువాత, కౌర్ లైఫ్ ఓకే లో సావిత్రి - ఏక్ ప్రేమ్ కహానీలో నటించింది. అందులో రాజకుమారి దమయంతి పాత్ర పోషించింది. ఆగస్ట్ 2013లో కౌర్ జీ %ట%ఎ% ఏక్ ముత్తి ఆస్మాన్‌లో పాఖీ పాత్ర పోషించింది. కౌర్ 2014లో ప్రదీప్ సర్కార్ యొక్క మర్దానితో తన సినీ జీవితాన్ని ప్రారంభించింది.

అటుపై వరుస చిత్రాల్లో నటిస్తోంది. ఆమె సన్నీ సింగ్ సరసన లవ్ కి అరేంజ్ మ్యారేజ్‌లో కూడా నటించనుంది.



నిషా అగర్వాల్ యొక్క తాజా చిత్రాలు : బ్యూటీ ఇన్ బ్లూమ్స్



చీరలో మెహ్రీన్ పిర్జాదా అద్భుతమైన లుక్స్



## 20 ఏళ్లగా నాకు నేనే పోటీ..

# విశ్రాంతి నా డైరీలో లేదు!

కత్రినా కైఫ్ బాలీవుడ్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. 'భూమ్' సినిమాతో తెరంగేట్రం చేసిన అమ్మడి కెరీర్ దేదీప్య మానంగా సాగిపోతుంది. కెరీర్ లో ఎన్నో జయాపజాలు చూసింది. ప్రస్తుతం సీనియర్ నాయికలతో పోటీ పడుతూ తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ని క్రియేట్ చేసుకుంది. యువ నటుడు విక్కీ కౌశల్ ని ప్రేమ వివాహం చేసుకుని ధాంపత్య జీవితంలోనూ సంతోషంగా ఉంది.

వివాహానికి..ఫ్యామిలీ లైఫ్ కి సరిపడ్డ సమయాన్ని కేటాయించి కెరీర్ ని బ్యాలెన్స్ చేస్తూ ముందుకెళ్తుంది. క్యాట్ కెరీర్ ఆరంభంలో 'మల్లీశ్వరి' చిత్రంలో నటించిన సంగతి తెలిసిందే. తొలి సినిమాతోనే తెలుగు నాట పాపులర్ అయింది. అటుపై 'అల్లరి ప్రియుడు' అనే మరో సినిమాలో కూడా నటించింది. కానీ కెరీర్ ని హిందీలోనే నిర్దేశించుకుంది. దీంతో తెలుగు పరిశ్రమకు దూరమైంది.

తాజాగా కత్రినా బాలీవుడ్ జర్నీ కి 20 ఏళ్లు ముగిసాయి. ఈ సందర్భంగా క్యాట్ జర్నీని ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. '20 ఏళ్ల సినీ జీవితంలో ఎంతో మంది అభిమానుల్ని సంపాదించుకున్నా. ఇన్నేళ్ల జర్నీలో నాతోనే పోటీ పడ్డా. ప్రతి సినిమాలో నా నటన నేనే పోల్చుకుంటా. బాగా చేసానా? లేదా? అని నాకు నేనే విశ్లేషించుకుంటా. నాధ్యాశంతా పనిపైనే ఉంటుంది. బుర్రలోకి మరో ఆలోచన రాకుండా పనిచేస్తా. విరామం అంటే అస్సలు నచ్చదు.

కొత్త ప్రయత్నాలకు నన్నునేనుగానే ప్రోత్సహించుకుంటా. ఆ విషయంలో నాకెంతో గర్వంగా అనిపిస్తుంది' అని అంది. ఇటీవలే కత్రినాకైఫ్-సల్మాన్ ఖాన్ జంటగా నటించిన 'టైగర్ - 3' రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. ఇందులో క్యాట్ యాక్షన్ పాత్రలో అదరగొట్టింది. అమ్మడు ఖాతాలో మరో భారీ సక్సెస్ పడింది. దీంతో 'టైగర్ -4'ని కూడా ప్లాన్ చేస్తున్నారు. మరి అందులో కత్రినాకి ఛాన్స్ ఇస్తారా? లేదా? అన్నది చూడాలి.